జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 307 విశాఖపట్నం | మంగళవారం 04 జూలై 2023 | 8 పేజీలు | వెల : 5.00

**కావలెను**

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.



## కృష్ణా నదిపై మూడు మినీ బ్యారేజ్ నిర్మాణాలకు..

# మోక్షం ఎప్పుడు..?

కృష్ణా,: ప్రకాశం బ్యారేజి దిగువన కృష్ణానదిపై కృష్ణా, గుంటూరు జిల్లాల సరిహద్దుల్లో నిర్మించ తలపెట్టిన రెండు మినీ బ్యారేజీల నిర్మాణానికి అడుగులు ముందుకు పడటం లేదు. ఈ బ్యారేజీల నిర్మాణానికి నిధుల మంజూరు కోసం సంబంధించిన ఫైలు గత ఏడాదిగా ఆర్థికశాఖ వద్ద పెండింగ్‌లో ఉంది. కృష్ణానదికి వరదలొస్తే వందలాది టీ–ఎంసీల నీరు సముద్రంపాలవుతోంది. మరోవైపు సముద్రానికి పోటు–వచ్చిన ప్రతిసారీ సముద్రపు నీరు ముందుకు వస్తోంది. ఫలితంగా కృష్ణా, గుంటూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో భూములు చౌడుబారిపోతున్నాయి. భూగర్భ జలాలు ఉప్పుమయం అవుతున్నాయి. ఈ అంశాలను దృష్టిలో పెట్టు–కుని వరద నీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దడంతో పాటు– భూగర్భ జలాలు ఉప్పునీటి కయ్యలు కాకుండా నివారించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ప్రకాశం బ్యారేజ్‌కు దిగువన రెండు మినీ బ్యారేజీ నిర్మాణానికి రూ. 2,862 కోట్లతో మూడేళ్ల ఏళ్ల క్రితం రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం లభించింది. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం చోడవరం – గుంటూరు జిల్లా మంగళగిరి మండలం రామచంద్రాపురంల మధ్య కృష్ణా నదిపై 3 టీ–ఎంసిల నీటి నిల్వ సామర్థ్యంతో రూ. 1512 కోట్ల కోట్ల వ్యయంతో బ్యారేజీ నిర్మాణం చేయాలని తీర్మానించింది. అలాగే రెండవది మోపిదేవి మండలం బండికోళ్లలంక – బాపట్ల జిల్లా రేపల్లె మం డలం తూర్పుపాలెం నడుమ కృష్ణా నదిపై రూ. 1350 కోట్ల ఖర్చుతో 3 టీ–ఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో బ్యారేజీ నిర్మాణం చేయాలని నిర్ణయించింది. కృష్ణా నదిపై నిర్మించబోయే కొత్త బ్యారేజీలకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను ఇప్పటికే సిద్ధం చేశారు. ఈ బాధ్యతలను హైదరాబాద్‌కు చెందిన ఆర్వీ అసోసియేట్స్ దీనిని రూపొందించింది. ఈ రెండింటిలో ఒక దానికే ప్రస్తుతం పరిపాలన ఆమోదం ఇచ్చే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు– తెలుస్తోంది. నదికి శివారున నిర్మించే రెండో బ్యారేజీకి ఆమోదం తెలిపిన తర్వాత మిగిలిన బ్యారేజీ గురించి ఆలోచించాలని సర్కారు భావిస్తున్నట్టు– సమాచారం.

## తెలుగు సభలకు హాజరైన వారికి జగన్ విషెస్



అమరావతి : అమెరికాలోని డాల్లస్‌లో నాటా తెలుగు మహా సభలు జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సభలను ఉద్దేశించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన సందేశం పంపించారు. సీఎం సందేశాన్ని నాటా సభల్లో కూడా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటా తెలుగు మహాసభలకు హాజరైన వారికి బెస్ట్ విషెస్ తెలియజేస్తున్నాని అన్నారు. నాలుగు సంవత్సరాల క్రతం తాను డాల్లస్ వచ్చినప్పుడు మీరంతా చూపించిన ప్రేమ, అభిమానాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని తెలిపారు. వేరే దేశంలో ఉన్నప్పటికీ.. ఇంతమంది తెలుగువారు మన సంస్కృతి, సంప్రదాయాల్ని కాపాడుకుంటూ ఐక్యమతాన్ని చాటడం సంతోషాన్ని కలిగిస్తోందని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో గవర్నమెంట్ బడుల్లో పూర్తిగా రూపురేఖలు మరుతున్నాయని ప్రతి గ్రామంలో ఇంగ్లీష్ మీడియం బడులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. నాడు నేడు అనే గొప్ప కార్యక్రమంతో స్కూళ్లలో అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. 3వ తరగతి నుంచే టోఫెల్‌లో శిక్షణ ఇచ్చేందుకు ఈటీఎస్ ప్రిన్స్‌టన్‌తో కూడా ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. అమ్మ ఒడి, గోరుముద్ద, విద్యా కానుక, ఉన్నత విద్యలో అయితే విద్యా దీవెన, వసతి దీవెన లాంటి పథకాలన్నీ కూడా రాష్ట్రంలో గొప్పగా అమలు చేస్తున్నాని వెల్లడించారు. పోర్టులు, హార్బర్లు, ఎయిర్‌పోర్టులు, మౌలిక వసతులు, ఇండస్ట్రియల్ కారిడార్లు ఎప్పుడూ జరగని విధంగా ముందుకు అడుగులు పడుతున్నాయని స్పష్టం చేశారు.

# 25 నియోజకవర్గాలకు కొత్త ఇన్ ఛార్జ్ లు

## కసరత్తు చేస్తున్న చంద్రబాబు




అమరావతి,: రానున్న ఎన్నికల్లో ఎలాగైనా విజ యం సాధించాలనే సంకల్పంతో శ్రమిస్తున్న తెలుగుదేశం పార్టీ ఇప్పు డు కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోంది. ప్రధానంగా సంస్థా గత మార్పులపై దృష్టి సారించిన అధిష్టానం కొత్త నిర్ణయాలను తీసుకుంటోంది. ప్రధానంగా ఎన్నికల్లో అత్యంత కీలకమైన నియో జకవర్గ ఇంఛార్జ్‌ల అంశంపై దృష్టి పెట్టింది. క్షేత్రస్థాయిలో బలోపేతం అయ్యేందుకు కృషి చేస్తోంది. దీనిలో భాగంగా ఖాళీగా ఉన్న నియో జకవర్గ ఇంఛార్జ్‌ల తోపాటు మరికొన్ని ప్రాంతాల్లో కొత్త ఇన్‌చార్జిలనే నియమించాలన్న నిర్ణయానికి వచ్చింది. తాజాగా వరుసగా నియో జకవర్గ ఇంఛార్జ్‌లను నియమిస్తున్న పార్టీ అధినేత చంద్రబాబు ఇప్పు డు మరో కొత్త నిర్ణయం తీసుకోనున్నారు. 25 నియోజకవర్గాలకు కొత్త ఇన్‌చార్జిలను నియమించేందుకు కసరత్తు ప్రారంభించారు. గత ఏడాది నుంచే నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ నేతల పనితీరును ఆయన పరిశీలిస్తూ వచ్చారు. అలాగే పార్టీ అంతర్గతంగా సర్వే నిర్వహించి ఆయా ప్రాంతాల్లో నేతల పనితీరుతో పాటు పార్టీ పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటు న్నారు. గతంలోనే కొంతమంది ఇంఛార్జ్‌ల పనితీ రుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న అధిష్టానం ఈ మేరకు వారి కి హెచ్చరికలు కూడా జారీ చేసింది. ఆనాటి నుంచి ఇప్పటి వరకు పనితీరు మార్చు కోని నేతలకు ఉద్వాసన పలకాన్న కఠిన నిర్ణ యానికి చంద్రబాబు వచ్చారు. గతంలోని తప్పి దాలకు ఎటువంటి అవకాశం లేకుండా ముందునుంచే తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వస్తున్నారు. ప్రధానంగా అభ్యర్థుల ఎంపికపై కూడా ఇప్పటికే ఒక నిర్ణయా నికి పార్టీ అధిష్టానం వచ్చింది. కొత్తగా ఎంపిక చేసే నియోకవర్గ ఇంఛార్జ్‌లను దాదాపు అభ్యర్థులుగా ప్రకటించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. **(మిగతా 6లో..)**

# ఇకపై బండిమీదే బ్యాంకాక్‌కు..

## భారత్–బ్యాంకాక్ హైవే 70శాతం పూర్తి



ఇకపై భారతదేశం నుండి బ్యాంకాక్‌కు వెళ్లడానికి విమానాన్ని బుక్ చేయవలసిన అవసరం లేదు.. ఎందుకంటే ఈ ప్రయాణాన్ని పూర్తి చేసేందుకు రోడ్డు మార్గం సిద్ధం అవుతోంది. 3 దేశాలు కలిసి నిర్మిస్తున్న భారత్–బ్యాంకాక్ హైవే త్వరలోనే పూర్తి కానుంది. దాదాపు 1,360 కి.మీ పొడవుతో భారత్, మయన్మార్, థాయ్‌లాండ్ సంయుక్తంగా నిర్మిస్తున్న కోల్‌కతా–బ్యాంకాక్ హైవేతో ఈ ప్రయాణం సాధ్యమవ్వనుంది. ఇటీవల., కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ భారత్–మయన్మార్–థాయ్‌లాండ్ హైవే దాదాపుగా 70 శాతం పూర్తయిందని చెప్పారు.

నితిన్ గడ్కరీ వార్తా సంస్థ పిటిఐ మాట్లాడుతూ, హైవే ప్రాజెక్ట్‌లో 70 శాతం పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. 3 దేశాలు నిర్మిస్తున్న ఈ హైవే పనులు వచ్చే 3–4 ఏళ్లలో పూర్తి కాగలవని ఆయన అన్నారు. పూర్తయిన తర్వాత, కోల్‌కతా నుండి బ్యాంకాక్‌కు రోడ్డు మార్గంలో ప్రయాణించే వీలు ఉంటుంది. ఇక ఈ ప్రాజెక్ట్ పూర్తైన తరువాత.. లావోస్, కంబోడియా, వియత్నాం ప్రాంతాలకు త్రైపాక్షిక రహదారిని విస్తరించాలని భారతదేశం యోచిస్తోంది.

ఈ రహదారి ఎక్కడ, ఎలా ప్రారంభమవుతుంది?

మణిపూర్‌లోని భారత్–మయన్మార్ సరిహద్దుకు సమీపంలోని మోర్ అనే ప్రదేశం నుంచి భారత్–మయన్మార్–థాయ్‌లాండ్ హైవే ప్రారంభమవుతుంది. ఈ ఎక్సైటింగ్ జర్నీ భారత్–మయన్మార్ సరిహద్దుకు సమీపంలోని మోర్ నుండి మయన్మార్–థాయ్‌లాండ్ సరిహద్దులో ఉన్న మే సోట్ అనే అందమైన పట్టణానికి తీసుకెళ్తుంది.



## మహారాష్ట్రలో అరుదైన సంఘటన..

**51 ఏళ్ల తర్వాత ప్రభుత్వానికి 200 మందికిపైగా ఎమ్మెల్యేల మద్దతు**

ముంబై: మహారాష్ట్రలో అరుదైన సంఘటన తెరపైకి వచ్చింది. ఆ రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ సంక్షోభం నేపథ్యంలో 51 ఏళ్ల తర్వాత ప్రభుత్వానికి 200 మందికిపైగా ఎమ్మెల్యేల మద్దతు లభించింది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) నేత అజిత్ పవార్ తిరుగుబాటుతో ఇది సాధ్యమైంది. ఆదివారం డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన తన వర్గం ఎమ్మెల్యేలతో కలిసి షిండే–బీజేపీ ప్రభుత్వంలో భాగమయ్యారు. దీంతో ప్రభుత్వంలో ఉన్న శివసేన షిండే వర్గం, బీజేపీ, ఎన్సీపీ రెబల్ వర్గం, ఇతర పార్టీలతో కలుపుకుని **(మిగతా 6లో..)**

## రాంగ్ సిగ్నలింగ్ వల్లే ఒడిశా రైలు దుర్ఘటన..!

**రైల్వే బోర్డుకు సేఫ్టీ కమిషన్ నివేదిక..!**



ఒడిశా :ఘోర రైలు ప్రమాదంపై రైల్వే బోర్డుకు సేఫ్టీ కమిషన్ నివేదిక సమర్పించింది. బాలాసోర్ రైలు ఘటనకు ప్రధాన కారణం 'రాంగ్ సిగ్నలింగ్' అని ఉన్నత స్థాయి విచారణ కమిటీ స్పష్టం చేసింది. భద్రతా ప్రమాణాలు పాటిస్తే దుర్ఘటన జరిగి ఉండేది కాదని విచారణ కమిటీ నివేదికలో పేర్కొంది. ఈ సందర్భంగా బహుళ స్థాయిలో జరిగిన లోపాలను ఎత్తి చూపింది. **(మిగతా 6లో..)**



# పేద విద్యార్థులకు బాసట అమ్మఒడి: చీఫ్ విప్ ముదునూరి



నరసాపురం, జూలై 3 (ప్రజాపాలన ప్రతినిధి) :పేద విద్యార్థులకు అమ్మఒడి బాసటగా నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.సోమవారం నరసాపురం మండలం ఎల్.బి చర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన నాలుగో విడత అమ్మఒడి కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గంలో నాలుగో విడత అమ్మఒడి పథకంద్వారా 18 వేల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో 26 కోట్ల రూపాయలు జమచేశామని తెలిపారు. ప్రపంచ స్థాయి పోటీని తట్టుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారని ప్రభుత్వ విద్యార్థులకు టోఫెల్ పరీక్షల నిర్వహణకు సిద్ధమయ్యారని ఆయన తెలిపారు. విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకురావడం వల్ల మట్టి నుంచి మాణిక్యాలు బయటకు వస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో పేద కుటుంబాలలో చదువుకునే పిల్లలకు ప్రోత్సాహకాలు కల్పించకపోవడం వల్ల విద్యార్థులు తమ విద్యను ప్రాథమిక దశలోనే దూరమై 5 వేల పాఠశాలలు మూసివేసారని అన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చి ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలతో పోటీపడేలా మార్చి చూపించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో ఒక్క జూనియర్ కళాశాలకూడా మంజూరు చేయించని గత ప్రభుత్వ పాలకులు తమ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సబబు కాదన్నారు.

తమ ప్రభుత్వంలో నియోజకవర్గంలో నాలుగు జూనియర్ కళాశాలలు, ఆక్వా యూనివర్సిటీ, మెడికల్ కాలేజీ మన ప్రాంతంలోనే మంజూరు చేసుకున్నామని త్వరలోనే ఒక డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయనున్నామని అన్నారు. ఎల్.బి చర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. గతంలో తల్లితండ్రులు తమ పిల్లల్ని చదివించాలన్న తపన ఉన్నా ఆర్థిక పరిస్థితుల వల్ల విద్యకు దూరంచేసి పనులకు పంపేవారని ముఖ్యమంత్రి అమ్మఒడి పథకాన్ని ప్రవేశపెట్టి తల్లుల ఖాతాలో 15 వేల రూపాయలు జమచేసి పేద కుటుంబాలకు ప్రోత్సాహం అందించారని అందువల్ల ఈ నాలుగు సంవత్సరాలలో ప్రతి విద్యార్థి పాఠశాలలకు వెళ్తున్నారని రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే ర్యాంకులలో ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జడ్పిటిసి బొక్కా రాధాకృష్ణ, ఎంఈవో పి పుష్పరాజ్యం, హెచ్ఎం వి సత్యనారాయణ, పలువురు నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ మేనిఫెస్టోతో ఇంటింటికి తెలుగుదేశం ప్రతి ఇంటికి సంక్షేమం

**మినీ మేనిఫెస్టో ప్రచార యాత్రకు మహిళలు మంగళ హారతులతో నీరాజనం**

**ప్రచార యాత్రలో అధిక సంఖ్యలో పాల్గొన్న యువత,మహిళలు**

**రాష్ట్రంలో దోపిడి రాజ్యం పోవాలి, పేదోడి రాజ్యం రావాలి**

**పేదల భవిష్యత్తుకు గ్యారెంటీ తెలుగుదేశంతోనే సాధ్యం**

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు**




పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 3 (ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేట మండలం ఆర్వపల్లి గ్రామంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు మహానాడు వేదికగా ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీస్తూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి తెలుగుదేశం ప్రతి ఇంటికి సంక్షేమమని డా.చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు.మినీ మేనిఫెస్టో ప్రచార యాత్రకు మహిళలు ఇంటింటికి మంగళహారతులతో నీరాజనం పట్టారు.మేనిఫెస్టో ప్రచార యాత్రలో యువకుల కరపత్రాలు పంచి సైకో పోవాలి సైకిల్ రావాలంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ......వైసీపీ ప్రభుత్వం దోపిడి రాజ్యాంగ మారిందని పేదవాడి రాజ్యం కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించాలని డా.చదలవాడ అరవింద బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి సంక్షేమం పేరుతో రెండు రూపాయలు ఇచ్చి 45 రకాల పన్నులతో వంద రూపాయలు వసూలు చేస్తున్నారని జగన్ రెడ్డి వసూల్ రెడ్డి గా మారారని ఎద్దేవా చేశారు.తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ఆడబిడ్డ నిధి కింద 1500 తల్లికి వందనం పథకం కింద చదువుకునే ప్రతి పిల్లవాడికి 15 వేల రూపాయలు,దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం,మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం,నిరుద్యోగులకు యువగళం నిధి కింద 3000 రూపాయలు,అన్నదాత నిధి కింద ప్రతి రైతుకు 20,000 పెట్టుబడి సాయం,బీసీలకు రక్షణ చట్టం,ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు చేసి పేదలను సంపన్నులుగా చేస్తామన్నారు.పేదల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇవ్వగల నాయకుడు చంద్రబాబు నాయుడని తెలిపారు. పేదల బతుకు చిత్రం మారాలంటే జగన్ రెడ్డి దోపిడి రాజ్యం పోయి ధర్మవద్ద పాలకుడు చంద్రబాబును గెలిపించాల న్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





**స్నేహ గ్రూప్ అధినేత డాక్టర్ కె.శివ భాగ్య రావు తండ్రి కీర్తిశేషులు కటికల రామకోటి గారి 21 వర్ధంతి నీ పురస్కరించుకుని డాక్టర్ ఓ ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఆదర్శ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కేకేఆర్ ఎం అధినేత లయన్ కుసుమ భోగరాజు విద్యార్థినీ విద్యార్థులకు అన్న వితరణ చేస్తున్న దృశ్యం**

## శ్రీనిధి పాఠశాలలో ఘనంగా గురు పౌర్ణమి సందర్భంగా సరస్వతి హెూమం నిర్వాహణ



బాపట్ల: శ్రీనిధి పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్. శ్రీ బి. అంజన్ బాబు గారి ఆధ్వర్యంలో వేద పండితుల చేత వేదమంత్రాల నడుమ పాఠశాలలో సరస్వతి హెూమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన మన సంస్కృతి, సాంప్రదాయాలు విద్యార్థి దశ నుండే అలవడతాయని కావున ఇలాంటి కార్యక్రమాలు జేయుట లో శ్రీనిధి ముందున్న దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి. శ్రీనివాస రావు గారు మరియు డైరెక్టర్స్ %ఎష్ట్ర%. చందు గారు వెంకట్ నారాయణ గారు మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని హెూమాన్ని విజయవంతం చేశారు.

## సైకిల్ ఎక్కనున్న ముత్యాల నాయుడు కొడుకు



విజయనగరం, జూలై 3, :ఉప ముఖ్యమంత్రిగా, కీలకశాఖల మంత్రిగా ఉన్న బూడి ముత్యాల నాయుడుకి సొంతింట్లోనే సవాళ్లు ఎదురవుతున్నాయి. మాడుగుల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముత్యాలనాయుడుకి కొడుకే తల్నొప్పిగా మారుతున్నాడట. ముత్యాలనాయుడు కుమారుడు బూడి రవికుమార్ ఇటీవల ప్రతిపక్ష నేత చంద్రబాబును కలవడం చర్చనీయాంశమైంది. విజయనగరం జిల్లా ఎస్ కోటలో పర్యటించిన నేపథ్యంలో టీడీపీ నేత కోళ్ల అప్పలనాయుడు ఇంట్లో చంద్రబాబుని కలిశారట బూడి రవి. ఏదో మర్యాదకోసం కలవలేదట ఆయన. డిప్యూటీసీఎంగా ఉన్న తండ్రిపై పోటీ చేసే అవకాశం ఇవ్వాలని చంద్రబాబుని కోరారట రవి. తండ్రి వ్యక్తిగత, అవినీతి వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకొచ్చి ప్రజల మద్దతు కూడగట్టి విజయం గెలుస్తానంటూ..తన అంచనాల గణాంకాలను టీడీపీ అధినేత ముందుంచారట బూడి వారసుడు. దీనిపై ప్రతిపక్ష నేత ఎలా స్పందించారోగానీ ఈ వ్యవహారం ఇప్పుడు ఉమ్మడి విశాఖ జిల్లా తో పాటు రాష్ట్రంలో సంచలనంగా మారింది.వైసీపీ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న నాయకుడి కుమారుడు ఏకంగా ప్రతిపక్ష నాయకుడిని కలవడమంటే అసాధారణ విషయంగానే చూడాలన్నది కొందరి వాదన. అందులోనూ తన తండ్రి పైన పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కోరారన్న వార్త మరింత ఆసక్తి రేపుతోంది. తండ్రితో రవికుమార్ కి తేడా ఎక్కడొచ్చిందన్న దానిపై విస్తృత చర్చ జరుగుతోంది. బూడి ముత్యాల నాయుడి మొదటి భార్య కుమారుడు రవికుమార్. మొదటి భార్య ప్రమాదంలో మరణించిన తర్వాత ముత్యాల నాయుడు మరో వివాహం చేసుకున్నారు. రవికుమార్ ముత్యాల నాయుడు సొంత చెల్లెలు, తన అత్త నివాసంలో వాళ్ళతో కలిసి ఉంటున్నాడు. తండ్రి కూడా అదే ఊరు సాలువలో ఉంటున్నా ఇద్దరి మధ్య మాటల్లేవ్. తల్లి చనిపోయిన తర్వాత రెండో పెళ్లి చేసుకుని వాళ్ళ పిల్లల్ని ప్రోత్సహిస్తున్నారన్నది బుడి రవి కంప్లైంట్.ముత్యాలనాయుడు రెండో భార్య కూతురు అనురాధ కోటపాడు జడ్పీటీసీగా ఉన్నారు. ఆమె పోటీ సమయంలోనే తనకు దేవరపల్లి నుంచి జడ్పీటీసీగా పోటీ చేసే అవకాశం కల్పించాలని తండ్రిని కోరాడట రవి. అయితే రవిని పక్కన పెట్టి రెండో భార్య కూతురికే ప్రాధాన్యం ఇచ్చారట డిప్యూటీ సీఎం. అనూరాధ జడ్పీటీసీగా గెలిచి నియోజకవర్గంలో తండ్రి తర్వాత అన్నీ తానే పర్యవేక్షిస్తుండటంతో.. బూడి వారసురాలు ఆమేనన్న ప్రచారం బలంగా ఉంది. ఈ పరిణామాలతో తండ్రిపై కోపంతో రగిలిపోతున్నాడట రవి. అందుకే ఏకంగా సీఎం జగన్మోహన్ రెడ్డిని కూడా కలిసి తండ్రిపై ఫిర్యాదు చేశారట. తండ్రి వ్యక్తిగత వ్యవహారాలతో పాటు కొన్ని అవినీతి ఆరోపణలు కూడా చేశాడట బూడి రవికుమార్. పాదయాత్ర సమయంలో అనకాపల్లి జిల్లాలో తన వెంట నడిచిన బూడి రవికుమార్‌తో సీఎంకి సాన్నిహిత్యం ఉందంటున్నారు. సీఎంని కలిశాక ఏమైందోకానీ తర్వాత బూడి రవి చంద్రబాబుని కలవడం రాజకీయ వర్గాల్లో చర్చకు తావిచ్చింది.బూడి రవికుమార్ వివాహం చేసుకుంది ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి బంధువైన అప్పలనాయుడు కూతురినే. వారంతా టీడీపీలోనే ఉన్నారు. చంద్రబాబు విజయనగరం పర్యటనలో ఉన్నప్పుడు చంద్రబాబును కలిసి తన మనసులోని మాట చెప్పారట బూడి వారసుడు. చంద్రబాబు అన్నీ సావధానంగా విన్నా.. బూడి రవికుమార్ కి మాడుగుల టీడీపీనుంచి అవకాశం అంతా ఈజీ కాదన్న చర్చ జరుగుతోంది. మాడుగుల టీడీపీ ఇప్పటికే మూడు వర్గాలుగా విడిపోయి ఆధిపత్య పోరు సాగుతోంది. రామానాయుడు, పీవీజీ కుమార్ టికెట్‌కోసం నువ్వానేనా అంటున్నారు. ఈ పరిస్థితుల్లో వారిద్దరినీ కాదని బూడి రవికి ఛాన్స్ కష్టమేనంటున్నారు. కానీ డిప్యూటీ సీఎం కొడుకు చంద్రబాబుని కలవడం మాత్రం వైసీపీలో చర్చనీయాంశమైంది. దీనిపై బూడి ఎలా స్పందిస్తారో చూడాలి.

## ముస్లింల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యే కిలారి.




పొన్నూరు జులై03( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు మండలం మునిపల్లె గ్రామంలో సోమవారం గ్రామంలో ముస్లింల ప్రార్థన అవసరాలకు మసీదు, ఉర్దూఘర్ కొరకు ప్రభుత్వం నుండి 4 సెంట్ల స్థలం మంజూరు చేసి ఆయన చేతుల మీదగా పత్రాలను కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్ని రంగాలలో పదవులు అందించటం జరిగిందని పేర్కొన్నారు. పవిత్ర హజ్ యాత్రను కూడా గుంటూరు జిల్లాలో ప్రారంభించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సభ్యులు షేక్ సైఫుల్లా, గ్రామ సర్పంచ్ కూచిపూడి స్వరూపారాణి, ముస్లిం మత పెద్దలు, తదితర ముస్లిం గ్రామ నాయకులు, పట్టణ, రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులులందరూ పాల్గొని పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కిలారి రోశయ్యను ముస్లిం మత పెద్దలు శాలువాలతో సన్మానించి సత్కరించారు.

## వైకాపా ప్రభుత్వం లోనే దళితుల అభివృద్ధి సాధ్యం.. రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్..



**సమావేశంలో మాట్లాడుతున్న వరసాల**

జులై 3 గోకవరం: మండల కేంద్రం గోకవరం ప్రెస్ క్లబ్ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరసాల ప్రసాద్ మాట్లాడుతూ టిడిపి అవాస్తవారోపణలపై ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో దళితుల సంక్షేమం కోసం వైకపా ప్రభుత్వం ఇంటి వద్దకే అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైకపా ప్రభుత్వానికే సాధ్యమని అన్నారు వైసిపి ప్రభుత్వంలో దళితులకు ఎటువంటి మేలు జరగడంలేదని తెదేపా రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్ చేసిన ఆరోపణలను వైకాపా నాయకులు తీవ్రంగా ఖండించారు. దళితుల సంక్షేమం కోసం జగన్మోహన్ రెడ్డి హయాంలో దళితులకు ఉన్నత పదవులు ఇచ్చారని చెప్పారు స్థానికంగా ఉన్న దళితుల స్మశాన వాటికలో సిసి రోడ్డు నిర్మించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అదే స్మశాన వాటికకు జగ్గంపేట ఎమ్మెల్యే చంటిబాబు మంజూరు చేసిన 30 లక్షలు నిధులతో ప్రహరీ గోడని నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. జగ్గంపేటలో ఒక ఎకరం స్థలంలో అతిపెద్ద క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 1 కోటి రూ.లు నిధులు తో మంజూరు చేశారని. త్వరలోనే వీటికి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.గత తెదేపా హయాంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రుణాలకు ఎస్సీ నాయకులుగా లంచాలు వసూలు చేసి ఆ శాఖ పరువు ప్రతిష్టలు దిగజార్చరుఅని. వైకాపా నాయకులు ఆరోపించారు. వైకాపా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు మంజూరు లో ఎక్కడ అవినీతి జరగడం లేదని మండల వైకాపా నాయకులు ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో. వైస్ ఎంపీపీ మడికి మైనార్ బాబు దళిత నాయకులు బోలా అబ్బులు. మచ్చ మోహన్. బిజ్జి రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## అష్టాదశ పురాణాలను మనకందించిన వ్యాస మహర్షి పుట్టినరోజు వ్యాస పూర్ణిమ మరియు గురు పూర్ణిమ వేడుకలు



బాపట్ల :సమగ్ర యోగ శిక్షణా కేంద్రంలో యోగా గురువులు దూళిపాళ్ల శైలజ అధ్యక్షతన జరిగినవి .సమాజంలో గురువు యొక్క ప్రాముఖ్యతను, గురుశిష్యుల బంధం ,గురువు ద్వారా అభివృద్ధి చెందిన వ్యక్తుల గురించి యోగా గురువు శైలజ వివరించారు .సీనియర్ ప్రభుత్వ ఉపాధ్యాయుని యోగ సాధకులు అమ్మిరి శెట్టి . రమాదేవి మాట్లాడుతూ గత 13 సంవత్సరాల నుండి సమగ్ర యోగా శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి, స్వచ్ఛందంగా అనేకమంది యోగ సాధకులకు ఆదర్శమూర్తిగా నిలిచిన యోగా గురువు దూళిపాల శైలజ అని, వారి ద్వారా అనేకమంది మహిళలు ,విద్యార్థులు, ఉద్యోగస్తులు యోగ విద్యను నేర్చుకొని, త ద్వారా ఆరోగ్యంగా శారీరకంగా అభివృద్ధి చెందారని అభినందించారు . వారి స్వచ్ఛంద సేవలను గుర్తించి అమీరిశెట్టి రమాదేవి, గురజాల శ్రీనివాసరావు, కృష్ణారావు , ఉమాదేవి ,వాసవి, స్వరాజ్యలక్ష్మి ,ఏ .కోటేశ్వరమ్మ ఉషా ,రాధిక, మంజు, చిట్టి ,అనేక మంది యోగ సాధకులు సాలువ జ్ఞాపికలను అందించి సన్మానించినారు.

# అక్రమ మైనింగ్ పై కలెక్టర్ కు ఫిర్యాదు

**పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారయింది**

**వృద్ధునికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలి**

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు**





పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 3 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నాడు జరిగిన స్పందన కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అక్రమ మైనింగ్,వివిధ ప్రజా సమస్యల పై కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అనంతరం డా.చదలవాడ అరవింద బాబు మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే అనీతికి,అక్రమైనింగ్ కి అడ్డు అదుపు లేకుండా పోయిందని ఈ.టి రోడ్డు,కోటప్పకొండ, గురవాయి పాలెం,,ములకలూరు గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మైనింగ్ చేస్తూ పర్యావరణానికి, మానవ జీవన విధానానికి హాని కలిగిస్తున్నారని డా.చదలవాడ విమర్శించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ పైన విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని కలెక్టర్ కి ఫిర్యాదు చేశామన్నారు.ఎమ్మెల్యే అనుచరులు గోనేపూడి వద్ద నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వుకుంటూ విజిలెన్స్ అధికారులకు పట్టుబడిన వారు ఎమ్మెల్యే అనుచరులవడంతో విజిలెన్స్ అధికారుల పై ఒత్తిడి తీసుకొచ్చి వదిలేయించారని మండిపడ్డారు.నరసరావుపేట పట్టణంలో పారిశుద్ధ్యం కూడా అద్వానంగా ఉందని వర్షపు నీరు,మురుగునీరు కలిసి ప్రవహిస్తూ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతూ వ్యాధుల బారిన పడుతున్నారని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్యం పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరామన్నారు.జొన్నలగడ్డ ఎస్సీ కాలనీకి చెందిన అమ్మాయి క్యాన్సర్ తో బాధపడుతుందని వారి ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదని కలెక్టర్ పెద్ద మనసుతో ప్రభుత్వం నుంచి వారికి ఆర్థిక సాయం అందించాలని కలెక్టర్ కోరమని తెలిపారు. ములకలూరు గ్రామంలో అన్ని అర్హతలు ఉన్న వృద్ధుడికి పెన్షన్ అందించకుండా వాలంటీర్, పంచాయతీ సెక్రటరీ, అధికార పార్టీ అనుచరుడిగా మారాలని లేదంటే పెన్షన్ ఇవ్వమని బెదిరిస్తున్నారని కలెక్టర్ సంబంధిత అధికారుల పై విచారణ జరిపించి వృద్ధునికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయవలసిందిగా వినతి పత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య,షేక్ మీరవాలి, చింతిరాల బాలు,మల్లవరపు శ్యామ్,గిద్దల వెంకటేశ్వర్లు,చుక్కపల్లి చంద్రమౌళి,సత్యన్నారాయణ, చల్లగుండ్ల హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేదవాళ్లని ధనికులుగా చేయటమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం: కొప్పాక జవహర్



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలో తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామములో ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలను కొవ్వూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్.ఎల్.ఏ అభ్యర్థి ఆశావాహులు కొప్పాక జవహర్ విజయానంద కుమార్ గ్రామ ప్రజలకు వివరించుట జరిగింది. సమాజంలో రెండు ప్రధాన వర్గాలు 1. పేదలు 2. ధనికులు . ధనికులు తరతరాలుగా భూమి, పెట్టుబడి, విద్య, నిర్వహణ సామర్థ్యం వంటి ఉత్పాదక వనరులను తన గుపిట్లో వుంచుకొనడం వలన ధనికులు మరింత ధనికులవ్వటం. పేదలు మరింత పేదరికంలోకి కూరుకుపోవడం జరుగుతుంది.జగన్ రెడ్డి పాలనలో పేదలకు జరిగిన అన్యాయాన్ని సవరిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తు కోసం వారిని ధనికులుగా తీర్చిద్దిదడానికి తెలుగుదేశం పార్టీ పేద-ధనిక అనే కార్యక్రమాని ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు, ప్రజల భాగస్వామ్యంతో ఈ విధానాన్ని ప్రతిష్ట%శీ%గా అమలు చేసి పేదల స్థితిగతులను మార్చి వారిని ఆస్తిపరులుగా చేయటానికి తెలుగుదేశం పార్టీ కంకణం కట్టుకుంది.. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ పెద్దలు కార్యకర్తలు, ప్రజలు పాల్గొనడం జరిగింది

## పసుపుమయంగా మారిన భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర



తిరుపతి జిల్లా, చిన్నగొట్టిగల్లు మండలం, ప్రజాపాలన న్యూస్: చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గారి ఆధ్వర్యంలో చంద్రగిరి నియోజకవర్గం, చిన్నగొట్టిగల్లు మండలం, భాకరాపేటకు చేరుకున్న భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర, ఈ రథయాత్రలో మొదటగా భాకరాపేటలో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి రథయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భారీగా పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని, పసుపుమయంగా మారిన భాకరాపేట టిడిపి హయాంలో చేసిన అభివృద్ధిని తెలియజేస్తూ ప్రజలకు కరపత్రాల పంపిణీ చేశారు. ఈ రథయాత్రలో పాల్గొన్న టిడిపి సీనియర్ నేతలు దొరబాబు, మబ్బు దేవనారాయణరెడ్డి, పరసారత్నం, నరసింహప్రసాద్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ. పూతలపట్టు నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గురు పూర్ణిమ వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దంపతులు




పల్నాడు జిల్లా. నరసరావుపేట .జూలై 3 (ప్రజా పాలన ప్రతినిధి. ):శ్రీ సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శ్రీమతి గోపిరెడ్డి సుస్మిత .నరసరావుపేట పట్టణంలోని సత్తెనపల్లి రోడ్డు లోని శ్రీ షిర్డీ సాయినాథ్ మందిరములో గురు పౌర్ణమి సందర్భంగా సోమవారం నిర్వహించిన వేడుకల్లో నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా శ్రీ సాయిబాబాను దర్శించుకున్న నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , శ్రీమతి గోపిరెడ్డి సుస్మిత ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం వేదమంత్రోచ్ఛారణతో ఆశీర్వదించిన ఆలయ పండితులు బాబా వారి శేష వస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు..ఈ సందర్భంగా ప్రతి ఏటా అత్యంత వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ షిర్డీ సాయినాథ్ దేవస్థానం కమిటీ సభ్యులను శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవస్థానం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించాలి




పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 3 (ప్రజా పాలన ప్రతినిధి)ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి,నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించాలని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి అన్నారు సోమవారం పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన లిజగన్నన్నకు చెబుదాంలి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన లిపల్నాడు జిల్లా ఎస్పీ వై. రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ . ఈ స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ,ఆర్థిక,ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు అందాయి.ఫిర్యాది పొలం పక్కన ఉన్న పొలం యజమాని అతని పొలం లో పత్తి కట్టెను తగలబెట్టడం వలన ఫిర్యాది పొలంలో ఉన్న కట్టె నాగలి కూడా తగలబడినది. దానికి సదరు పొలం యజమాని పరిహారం చెల్లిస్తానని చెప్పి ఇవ్వకుండా అడిగితే దిక్కున చోట చెప్పుకోమని హేళనగా మాట్లాడాడని అచ్చంపేట మండలంకు చెందిన ఒక వ్యక్తి జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో ఎస్పీ కి ఫిర్యాదు.ఫిర్యాదికి చెందిన స్థలంను కొత్త శ్రీనివాసరావు అనువారికి అద్దెకు ఇచ్చి ఒక సంవత్సరం తర్వాత ఖాళీ చేయమనగా ఆ స్థలం మాది అని వారు దౌర్జన్యం చేయగా ఫిర్యాదు కోర్టు ద్వారా ఆర్డర్ తెచ్చుకొని సదరు స్థలంలోకి వెళ్ళగా శ్రీనివాసరావు మరి కొంతమంది ఫిర్యాదిని కొట్టి నెట్టేసారని, నాకు న్యాయం చేయమని దుర్గి మండలానికి చెందిన ఒక వ్యక్తి ఎస్పీ కి ఫిర్యాదు చేశాడు. ఎడ్లపాడు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఇల్లు బాగు చేసుకుంటున్నానని కొన్ని రోజులు మీ ఇంటిలో ఉంటానని ఫిర్యాదికి చెప్పి తర్వాత ఫిర్యాది ఇంటి కరెంటు మీటర్ మరియు ఇంటి పన్ను బిల్లులను తన పేరు మీద మార్పించుకుని ఇల్లు ఖాళీ చేయకుండా తనని ఇంట్లో నుండి వెళ్లిపొమ్మని బెదిరిస్తున్నాడని తనకు న్యాయం చేయమని ఒక మహిళ జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో ఎస్పీ కి ఫిర్యాదు చేసినారు.జగనన్నకి చెబుదాం కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి,నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసిపెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయసహకారాలు అందించారు.లిస్పందన కార్యక్రమంలో తమ సమస్యలు విన్నవించుకోవడానికి విచ్చేసిన ప్రజలకు నరసరావుపేట పట్టణానికి చెందిన వేలమూరి రామకృష్ణారెడ్డి (శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్ ) ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవి శంకర్ రెడ్డి ఐపిఎస్ మరియు ఇతర అధికారులు మరియు అన్నదాన కార్యక్రమం ఆర్గనైజర్స్ బచ్చు వెంకట సత్యనారాయణ స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పి డి రామచంద్ర రాజు , ఏఆర్ డిఎస్పి చిన్నికృష్ణ , డీఎస్పీలు పల్లపు రాజు , ఆదినారాయణ , రవిచంద్ర , సీఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కొండా శ్రీధర్ సేవలు అభినందనీయం



నరసాపురం, జూన్ 3 (ప్రజాపాలన ప్రతినిధి) : సమాజానికి కొండా శ్రీధర్ అందిస్తున్న సేవలు అభినందనీయం, ఆదర్శనీయమని నరసాపురం పట్టణానికి చెందిన ది కేర్ చారిటబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, న్యాయవాది చదలవాడ జ్ఞానప్రకాష్ అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా పట్టణంలోని 7వ వార్డులో స్వగృహంలో కొండా శ్రీధర్ కు జ్ఞానప్రకాష్ శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు. నరసాపురం పరిసర ప్రాంతాలలో రోగాల బారిన పడిన ప్రజలకు శ్రీధర్ ఆక్యుపంక్చర్ వైద్య సేవలను ఉచితంగా అందిస్తూ మంచి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడం గొప్ప విషయమని అన్నారు. కొవ్వలి రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొవ్వలి ఫౌండేషన్ అనతికాలంలోనే మంచి ఆదరణ పొందిందని ఆపదలో ఉన్నవారిని ఆర్థికంగా ఆదుకోవడంలో, ఆధ్యాత్మిక, సామాజిక, వైద్య సేవలు అందించడంలో మంచి పేరు తెచ్చుకుందని కొవ్వలి ఫౌండేషన్ కార్యదర్శిగా శ్రీధర్ ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నారని అన్నారు. ఇటువంటి నిస్వార్థ సేవలు చేసిన వారిని అభినందించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని జ్ఞానప్రకాష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన రామ్మోహన్ నాయుడు తండ్రి కొవ్వలి అయ్యన్న నాయుడుతో ఉన్న స్నేహ బంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల బాబు, ఆరేటి వేణు గోపాల్, సంకు భాస్కర నాయుడు, గంటా ఆనందరాజు, బొడ్డు కృష్ణ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓరియంటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఇంచార్జి డైరెక్టర్గా అసోసియేట్ ప్రొఫెసర్ పి. సి.వెంకటేశ్వర్లు



తిరుపతి జిల్లా, ఎస్వీ యూనివర్సిటీ, ప్రజాపాలన న్యూస్: శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నందు సోమవారం నాడు ఓరియంటల్ రీసెర్చ్, ఇన్స్టిట్యూట్, ఇంచార్జి డైరెక్టర్ గా పదవీ భాద్యతలు స్వీకరించిన అసోసియేట్ ప్రొఫెసర్ పి. సి.వెంకటేశ్వర్లు గారిని యూనివర్సిటీ టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది దుశ్యాలువతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కె.జయచంద్రారెడ్డి వాణిజ్య విభాగం, ప్రొఫెసర్ అంజబాబు ఎం.సీ.ఏ విభాగం, ప్రొఫెసర్ మధు జియాలజీ విభాగం, డా.పి.ఆదిశేషయ్య అసిస్టెంట్ లైబ్రేరియన్, శ్రీహరి, దార్ల రఘురాములు, టైమ్ స్కేల్ అసిస్టెంట్, ఆర్కియాలజీ శాఖ. యం.సిద్దయ్య. పీ. లోకా నంద కుమార్, రీసెర్చ్ స్కాలర్ తరుపున , మరియు అంబేద్కర్ టీవీ చానెల్ డైరెక్టర్ డా.పి పరమశివం గారు ప్రత్యేక శుభకాంక్షలు తెలియజేయడం జరిగింది.

జై భీమ్
మీరేంతో మీకంత - మేమేంతో మాకంత
రాష్ట్రాలలో ఉన్న OC వర్గాలు రిజర్వేషన్స్ వలన ఆ వర్గాలకు నష్టం జరుగుతోందని బాధపడుతున్నారు
అందువల్ల
అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే... అంబేడ్కర్ ప్రతిపాదించిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కల్పించి అన్ని కులాలను ABCD లుగా విభజించి సమన్యాయం చేయడానికి 75 సం.ల తరువాత మొట్టమొదటి సరిగా AP,TS లో ఉన్న 1,20,000 మంది PARS సభ్యులు మద్దతు ఇస్తున్నారు
మరి మీరు కూడా www.puleambedkarrajyadhikarasamithi.com వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి మద్దతు తెలుపగలరా ?
శివ భాగ్యరావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 04, జులై 2023

## పిల్లలనే కాదు.. అందరినీ ఆవహించిన ఆన్‌లైన్ గేమ్స్ భూతం

ఇంట్లో పిల్లలు స్మార్ట్‌ఫోన్‌ను ఆపరేట్ చేయగానే.. అరే! మావోడు భలే టాలెంటెడ్ ఉన్నాడే అని సంబురపడుతాం. ఇంత చిన్న వయసులోనే ఫోన్ ఆపరేటింగ్ అంటే గ్రేట్ కదా! అని గొప్పలకు పోతాం. కానీ, ఆ గొప్పలు మనల్ని ఎంత తిప్పలు పెడుతున్నాయంటే.. ఫోన్ లేకపోతే అన్నం తినం, ఫోన్ కొనివ్వకపోతే స్కూల్‌కు పోం.. అనేంతగా. హద్దుదాటిన కొందరు ఫోన్ కోసం సూసైడ్ చేసుకుంటామని బెదిరిస్తున్న సందర్భాలూ ఉన్నాయి. మన చిన్నప్పుడు ఎయిటీస్, నైంటీస్‌ల్లో ఔట్‌డోర్ గేమ్స్ ఉండేవి. 2000ల్లో ఇండోర్ గేమ్స్‌కు అలవాటు పడ్డారు. ఇప్పుడు అంతా ఇంట్లో గేమ్స్ జమానా నడుస్తున్నది. అదేనండి.. ఆన్‌లైన్ గేమ్స్. ఫోన్‌ను కొవిడ్ మనకు మరో అవయవంగా మార్చేసింది. ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్స్ జాఢ్యాన్ని మరింత పెంచేసింది.పిల్లలు మన కండ్లముందే ఇంట్లో ఉంటున్నారు కాబట్టి ఆవారా తిరుగుళ్లు అయితే లేవులే అనుకుంటున్నాం. ఫోన్ పట్టినా పోనీలే కాసేపే కాదా అని ఊరుకుంటున్నాం. కానీ, ఆ నిర్లక్ష్యమే జీవితాలను అంధకారం చేస్తుందని ఊహించలేకపోతున్నాం. అందుకు ఉదాహరణే ఇటీవలి సంఘటనలు. ఆన్‌లైన్ గేమ్స్ పిల్లలే ఆడుతున్నారని నింద వాళ్లపై నెట్టేస్తున్నాం. కానీ, ఆన్‌లైన్ గేమ్స్ భూతం అందరినీ ఆవహించింది. చిన్నా-పెద్ద, ఆడ-మగ, స్టూడెంట్-రైతు అనే తేడా లేకుండా అన్ని వర్గాలపై ప్రతాపం చూపుతున్నది. వీడియో గేమ్స్ నిర్వాహకులు ఆటగాళ్లకు ముందు గెలుపు రుచి చూపుతున్నారు. కొంత మొత్తం రాగానే విజేతలు అయ్యారని సంబురపడేలా చేస్తారు. గేమ్స్‌కు బానిసలయ్యారు.. ఇక విడిచి ఉండలేరు అని తెలిశాక దోపిడీ మొదలుపెడతారు. అప్పటికే పీకలదాక గేమ్స్‌లో మునిగిన వ్యక్తులు బయటపడలేకపోతున్నారు. అప్పులు చేసి మరీ గేమ్స్ ఆడుతున్నారు. తొలుత స్నేహితుల వద్ద, తర్వాత ఇతరుల వద్ద చేయిచాస్తున్నారు. ఇంట్లో అమ్మనాన్న సంపాదించిన డబ్బులు గేమ్స్‌కు తగలేస్తున్నారు. డబ్బులు లేని సందర్భాల్లో దొంగతనాలకు కూడా తెగబడుతున్నారు. కుటుంబం మొత్తం ఆరుగాలం శ్రమించి వ్యవసాయం చేసి పండించిన వడ్లు అమ్మగా వచ్చిన మొత్తాన్ని ఓ యువకుడు ఆన్‌లైన్ గేమ్స్‌కు తగలేశాడు. మనస్తాపంతో సూసైడ్ చేసుకొని తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చాడు. ఆన్‌లైన్‌లో రమ్మీ ఆడి రూ.78 వేలు పోగొట్టుకొని ఏపీలోని కోనసీమ జిల్లాకు చెందిన ఓ బాలుడు ప్రాణాలు తీసుకున్నాడు. మామయ్య వైద్యం కోసం దుబాయ్ నుంచి అత్త పంపించిన సొమ్మును ఆటకు అర్పించాడు. వరంగల్ జిల్లాకు చెందిన ఐటీఐ విద్యార్థి కూడా ఇదే తరహాలో డబ్బులు పోగొట్టుకొని ఉరేసుకొన్నాడు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌కు చెందిన ఓ గృహిణి సైతం ఆన్‌లైన్ గేమ్స్, క్రికెట్ బెట్టింగ్‌కు బానిసైంది. పెద్ద మొత్తంలో అప్పులు చేసింది. అప్పులోళ్ల వేధింపులు పెరిగాయి. అప్పులు తీర్చే మార్గం కనిపించలేదు. చావే శరణ్యమనుకున్నది. బంగారంలాంటి ఇద్దరు కొడుకులతోసహా సంపులో దూకి బలవన్మరణానికి పాల్పడింది. ఆన్‌లైన్ ఆటకు కుటుంబం బలైంది. గుండెను పిండేసే ఈ ఘటనల్లో బాధితుల వయసు ముప్పై లోపే. తీవ్ర నిర్ణయాలతో కొన్ని ఘటనలే వెలుగుచూస్తున్నాయి. కానీ, ఆన్‌లైన్ గేమ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్స్ బారిన పడ్డ కుటుంబాలు అనేకం. చాలాచోట్ల ఆన్‌లైన్ గేమ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్స్ గ్యాంగ్‌లు ఉన్నాయి. రెగ్యులర్‌గా ఆన్‌లైన్ గేమ్స్.. సీజనల్‌గా ఐపీఎల్ వంటి బెట్టింగ్స్ వీరి వ్యాపకం. ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌లు ఉన్నాయి. బెట్టింగ్ లావాదేవీలు అన్నీ ఆన్‌లైన్‌లోనే. బెట్టింగ్ ముఠాలకు అనుబంధంగా డబ్బులు వడ్డీకి ఇచ్చేందుకు ప్రత్యేకంగా కొందరు ఉంటారు. వీరు యువతకు బైకులు, గోల్డ్‌చైన్లు కుదవబెట్టుకొని డబ్బులు ఇస్తున్నారు. వడ్డీ కూడా చాలా ఎక్కువ. వ్యక్తుల ఖాన్‌దాన్‌ను బట్టి అప్పు పరిమితి పెరుగుతుంటది. ఆ ఊబి నుంచి కొందరు బయటపడుతుండగా, మరికొందరు మునిగిపోతున్నారు. నిండు జీవితాలను బలితీసుకుంటున్నారు. తొలుత టైమ్‌పాస్‌గా మొదలై.. ప్రాణాలు తీసే వరకు, తీసుకొనే వరకు ఇవి పురిగొల్పుతున్నాయి. ప్రధానంగా యువత ఆన్‌లైన్ గేమ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్స్‌కు బెండ్ అవుతున్నది. సరదాగా మొదలయ్యే వ్యాపకం.. వ్యసనంగా మారి నిలువునా ముంచేస్తున్నది.

ప్రజల రక్షణ ప్రభుత్వాల బాధ్యత.

ప్రజలకు ఎవరి నుంచి, ఏ సంస్థల నుంచి, ఏవైనా మార్గాల నుంచి ముప్పు వాటిల్లకుండా రక్షణ కల్పించడం పాలకుల విధి. వీడియో గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్ వ్యవహారం కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిది. వీటిని నియంత్రించాల్సిన బాధ్యత కేంద్రానిదే. దేశంలో ఆన్‌లైన్ గేమింగ్ కోసం కేంద్రం ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ కొత్త చట్టం తెచ్చింది. ఆన్‌లైన్ గేమ్స్ బెట్టింగ్ ఉండొద్దని నిబంధన విధించింది. వీటి వ్యవహారాన్ని పర్యవేక్షించేందుకు సెల్ఫ్ రెగ్యులేటరీ ఆర్గనైజేషన్స్ (ఎస్ఆర్వో)ను కేంద్రం నియమించింది. వీటిలో వ్యాపార ప్రతినిధులు, విద్యావేత్తలు, సైకాలజీ నిపుణులు ఉంటారు. ఏ గేమ్‌ను అనుమతించాలనేది వీరు డిసైడ్ చేస్తారు. అయినా, ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్ నడుస్తున్నాయి. ఓ అధ్యయనం ప్రకారం దేశంలో ఉద్యోగి నెల జీతం సగటు రూ.32,840. అంటే గంటకు రూ.171 సంపాదిస్తాడు. రోజుకు కనీసం ఒక గంట ఆన్‌లైన్ గేమ్ ఆడితే.. నెలకు రూ. 5,130ల ఉత్పత్తి తగ్గిపోతున్నట్టే లెక్క. 2022 లెక్కల ప్రకారం.. దేశంలో ఆన్‌లైన్ గేమ్స్ ఆడేవారి సంఖ్య సుమారు 42 కోట్లు. అంటే నెలకు రూ. 2 లక్షల కోట్ల ఉత్పత్తిని దేశం కోల్పోతున్నది. ఏటా రూ.24 లక్షల కోట్ల ఉత్పత్తి లాస్. ఇది దేశ బడ్జెట్‌లో సగం కంటే ఎక్కువ. దేశం ఆర్థికవ్యవస్థపై పెను ప్రభావం చూపుతున్న ఆన్‌లైన్ గేమ్స్.. మానసికంగానూ వేధిస్తున్నాయి. ఒత్తిడి, కుంగుబాటు, భయం, సామాజిక అభద్రత, ఒంటరితనం, ఆత్మనూన్యతాభావం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ రుగ్మతల నుంచి బయటపడేందుకు దవాఖానలకు అయ్యే ఖర్చు మరో లెక్క. దాన్నీ కలుపుకుంటే దేశ బడ్జెట్‌ను దాటిపోవడం ఖాయం. కేంద్రంలో ఉన్న పెద్దలకు ఈ లెక్క ఎందుకు అర్థం కాదు? ఆన్‌లైన్ గేమ్స్ నియంత్రించడం ఎందుకు చేతకావడం లేదు?

# అంబేద్కర్ భావజాలంలో బీహార్ ఇప్పుడు నడుస్తుందా..?

భారత రాజకీయాల్లో ఈనాడు గుణాత్మకమైన మార్పు బీహార్‌లో కనిపిస్తుంది. బిజెపి నుండి జె.డి.యు.నితిష్ కుమార్ నాయకత్వంలో విడిపోయి కాంగ్రెస్, సి.పి.ఐ.(ఎం.ఎల్.), సి.పి.ఎం., సి.పి.ఐ, మజ్లిస్, స్వతంత్రులు కలిసి ప్రభుత్వాన్ని రూపొందించడం బి.జె.పి.కి. గొడ్డలి వేటు. జె.డి.యు., ఆర్.జె.డి, కాంగ్రెస్, వామపక్షాల కలయిక బి.జె.పి. మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకించే బహుజన లౌకిక వాద రాజకీయాలకు పతాకలెత్తడమే. బి.జె.పి రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘించి అటు మహారాష్ట్రలో శివసేనను విడదీసి విచ్ఛిన్న రాజకీయాలను చేసింది. ఇటు తెలంగాణలో కూడా కాంగ్రెస్‌లో గెలిచిన, టి.ఆర్.ఎస్.లో గెలిచిన అభ్యర్థులను ధనం, పదవి ఎరవేసి తమ పార్టీలో చేర్చుకుంటుంది. పరిపాలిస్తున్న పార్టీలను సంక్షోభంలోకి నెట్టివేస్తుంది. బీహార్‌లో కూడా అదే ప్రయత్నం చేయబోయింది. అయితే బీహార్‌లో మతాతీతంగా బలమైన రాజకీయాలు నడుపుతున్నారు. నిజానికి బి.సి.లు హిందువులు కాదు. బౌద్ధులు, నితీష్ కుమార్, తేజస్విని యదావ్‌లు కలవడం, కాంగ్రెస్, వామపక్షాలు మద్ధతు ఇవ్వడం గొప్ప పరిణామం. భారతదేశంలో బి.సి.లు, ఎస్సీలు, మైనారిటీలు కలుసుకుంటే మొత్తం అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలూ వీరివే. బహుజన రాజకీయాల్లో ఉత్తరప్రదేశ్‌ను విచ్ఛిన్నం చేసింది. బి.జె.పి.అభిషేక్ యాదవ్‌ను, మాయవతిని విడదీసి, ముస్లింలను నిషేధించి పక్కకు నెట్టారు. అక్కడ మతం పేరుతో, రామాలయాల పేరుతో ఓట్లను సమీకరించింది. బీహార్‌లోని సమీకరణల పద్ధతిలో యు.పి.లో కూడా మాయావతి, అభిషేక్ యాదవ్‌లు ఏకమైతే బి.జె.పి.కుప్పకూలిపోయింది. బి.జె.పి.కి నైతిక, సామాజిక, సాంస్కృతిక రాజకీయాలు లేవు. అది మతాన్ని రెచ్చగొట్టి కార్పోరేట్ ఆధీనంలో పాలిస్తుంది. రాజ్యాంగాన్ని తూట్లు పొడిచి బి.సి.లకు, దళితులకు రావలసిన హక్కుల్ని కాలరాసి మతోన్మాద చర్యలతో హత్య, అణచివేత రాజకీయాలను కొనసాగిస్తుంది. దీన్ని ముందు బీహార్ గుర్తించడం అందునా బి.సి.లోని యాదవులు గుర్తించడం పెద్ద గుణాత్మకమైన రాజకీయమనవచ్చు. డా.బి.ఆర్.అంబేద్కర్. రామ మనోహర్ లోహియా అణగారిన కులాలని ఏకం చేసి అగ్రకులాల మతోన్మాద రాజకీయాలను కూలదోయాలని చెప్పారు. బి.జె.పి., ఆరెస్సెస్ భారతదేశ సాంస్కృతిక, తాత్త్విక మూలాలను ధ్వంసం చేసే ప్రయత్నాలలో ఉన్నాయి. ముఖ్యంగా రాముణ్ణి ముందుకు తేవడం ద్వారా ప్రత్యర్థిని నిర్జరించడం తప్పుకాదనే ఆలోచనలో ఉన్నాయి. భారతదేశంలో బ్రాహ్మణులు, కాయస్తులు, మార్వాడీలు భారతదేశ స్వాతంత్ర్య కాలంలోనే ఏకమయ్యారు. స్వాతంత్ర్య భారత సంపదనంతా రాజ్యాధికారం ద్వారా



కొల్లగొట్టే వ్యూహాన్ని రచించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు దళితులకు, బహుజనులకు రాజ్యాధికారం దక్కకుండా భారత, రామాయణాల్లోని వధ సంస్కృతిని కొనసాగిస్తూ వస్తున్నారు. నిజానికి బి.సి.కులాలు సమాజ నిర్మాణంలో ప్రధాన పాత్రలో ఉన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఐదేళ్లు అవుతున్నా బి.సి.ల జనగణన చేయకపోవడంలోనే కుట్ర దాగి వుంది. ఇప్పటికీ చాకళ్లు, కమ్మర్లు, కుమ్మర్లు, మంగళ్లు, మేదర్లు, యాదవ, గౌడ, పద్మశాలీలు వంటి అనేక కులాలు పేదరికంలో మగ్గి పోతున్నాయి. వారిని హిందువులుగా పిలిచి వారి ఓట్లను బి.జె.పి. తస్కరిస్తుంది. ఈ బి.సి.కులాల వృత్తులన్నీ సంక్షోభంలో ఉన్నాయి. బి.సి. కులాలకు రాజ్యాధికారంలో జనాభా నిష్పత్తిని బట్టి సీట్లు ఏ పార్టీ ఇవ్వడంలేదు. రాజ్యాధికారం లేకుండా మన సమస్యలు పరిష్కరించబడవని అంబేద్కర్ ఎప్పుడో చెప్పాడు. ఇక దళితులపై బి.జె.పి. ఆరెస్సెస్ నిరంతరంగా జరుపుతున్న దాడులకు అంతులేదు. దళితులను మనుస్మృతి ప్రకారం నీచ కార్యాలకే ఉపయోగించాలని, అత్యున్నతమైన చదువులకు పనికిరారని ఇతర దేశాలకు దళితుల్ని పంపించే స్కాలర్ షిప్‌లను రద్దు చేశారు. అన్ని కేంద్రీయ విశ్వ విద్యాలయాల ఎస్సీ రిజర్వేషన్ బ్యాక్‌లాగ్ పోస్ట్‌లు భర్తీ చేయలేదు. కొత్తగా పోస్ట్‌లని నింపడం లేదు. దళితులను ఏ కార్పోరేట్ వ్యవస్థా చేర్చుకోకుండా నిరోధించారు. భారతదేశంలోని ఏడు లక్షల గ్రామాల్లో దళితులున్నారు. నాలుగు లక్షల గ్రామాల్లో విద్యుత్తు లేదు, నీరు లేదు, శ్మశాన భూమిలేదు, రోడ్లు లేవు. దళితులను నిర్భర దారిద్ర్యంలో ఉంచి వారి శరీర, మానసిక వ్యవస్థలను క్రుంగదీసి వారు పనిచేయలేని స్థితికి కూడా తీసుకొచ్చి వారి జనాభాను ఎంత నిర్మూలించ గలిగితే అంత నిర్మూలించాలనేదే అరెస్సెస్ తీర్మానం. ఆరెస్సెస్, బి.జె.పి. మొత్తం భారతదేశంలో దళితుల సంస్కృతిని, లౌకిక, బౌద్ధిక శక్తులను నిర్వీర్యం చేసే సంస్కృతీ ప్రణాళికను కార్పోరేట్ వ్యవస్థతో మిలాఖాత్ అయ్యి నిర్వహిస్తుంది. "అగ్నిపథ్" మిలటరీ రిక్రూట్మెంట్ చట్టంలో ఎక్కువమంది దళిత బహుజన విద్యార్థులున్నారనే వారి నిరోధానికి పథకం వేశారు. మొత్తం భారతదేశంలో సాంఘిక వ్యవస్థని కూల్చివేసి చాతుర్వరణ వ్యవస్థను పున్ణస్థాపించాలనే దూర్వ్యూహంలోనే భాగంగానే బి.జె.పి, ఆరెస్సెస్ పావులు కదుపుతున్న ఈ సందర్భంలో బి.సి.లు, దళితులు, లౌకిక వాదులు కలిసి ఈ రోజున బీహార్‌లో మతేతర కుల సమీకరణల రాజకీయ వ్యూహానికి నితీష్ కుమార్, తేజస్వీని యాదవులు తెరలేపడం ఒక రాజకీయ పరిణామంగా మనం భావించాలి. స్వాతంత్ర్యం వచ్చి డెబ్బైఐదు సంవత్సరాలు అవుతున్నా మనం వందకు వందమందికి అక్షరాలు నేర్చుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నాం. దేశంలోని మొత్తం విద్యార్థుల సంఖ్య ఈ రోజు 46.5 కోట్లు మాత్రమే. అంటే వంద కోట్ల కుటుంబాలలో ఇంకా విద్యా గంధం ప్రవహించలేదు. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు పన్నెండు శాతం అక్షరాస్యత ఉంది. అప్పటికే బ్రిటీష్ వారు గానీ, సంస్థానాధీశులు గానీ రెండు లక్షల పదివేల పాఠశాలలు పెట్టారు. ఇప్పుడు పదిహేను లక్షలకు చేరుకున్నాం. పది లక్షల పాఠశాలల్లో బ్లాక్ బోర్డులు, కుర్చీలు, బెంచీలు, చాక్‌పీస్‌లు కూడా లేవు. పాఠశాలలకు ఇప్పటి వరకూ పాఠ్యపుస్తకాలు లేవు. ఆంధ్రప్రదేశ్ లోనైతే పాఠ్యపుస్తకాల పంపిణీ సక్షోభం నిరంతరంగా కొనసాగుతుంది. ఏకోపాధ్యాయ పాఠశాలలే నాలుగు లక్షలు ఉన్నాయి. అందుకు ప్రభుత్వాలు ఏమీ బాధపడటం లేదు. కారణం వీరికి నిరక్షరాస్యత, అస్పృశ్యతా వర్ణ వివక్ష భారతం కావాలి. ఒక పక్క దళిత బహుజన మేధావులు, ఆలోచనాపరులు పెరుగుతున్నారు. అందుకే ఇప్పుడు దళిత బహుజన మైనారీలు రాజకీయంగా ఏకమవ్వాల్సిన సమయం వచ్చింది. ఈ ఏకీకృత రాజకీయాలకు సిద్ధాంత భూమిక అంబేద్కర్ – లోహియా– పెరియార్ రామస్వామి నాయకర్ ఇచ్చారు. ఇవాళ తమిళనాడులో ఆరెస్సెస్, బి.జె.పి. పాదం మోపలేనంత బలంగా అక్కడి రాజకీయాలు ఉండడానికి కారణం అక్కడ పెరియార్ వేసిన లౌకిక వాద రాజకీయ పునాదే. ఈనాడు కులనిర్మూలన భారతదేశ పునర్ నిర్మాణ ఉద్యమం జరగాలి. అందుకు రాజ్యాధికారమే కీలకమైన విషయం. మెజారిటీ ప్రజల రాజకీయ ఐక్యతే ప్రధాన సూత్రం. అంబేద్కర్ – లోహియా– పెరియార్‌ల రాజకీయ నిర్మాణ సూత్రాలను తప్పక బీహార్ నూత్న సమీకరణాల ప్రభుత్వం ఎజెండాగా స్వీకరించాలి. అప్పుడు నితీష్ కుమార్ ఎనిమిదవ ముఖ్యమంత్రి అయిన సందర్భంగా ఈ సిద్ధాంతాల ప్రతిఫలం జరగకపోతే అవకాశవాద రాజకీయాలే మళ్లీ ప్రతిఫలిస్తాయి. ముఖ్యమంత్రి ఎన్నిసార్లు అయ్యిందనేది కాదు, సంపద అందరకికీ పంచబడుతుందా? కుల నిర్మూలన ఆచరణ ప్రతిఫలిస్తుందా? అనేది ముఖ్యం. ఏనాటికైనా భారత రాజ్యాంగమే భారతదేశ పరిపాలనకు గీటురాయి. ఆ దిశగా నడవాల్సిన బాధ్యత బీహార్ కొత్త ప్రభుత్వానికి ఉంటుందని ఆశిద్ధాం.



– మహాకవి డా॥ కత్తి పద్మారావు
సామాజిక ఉద్యమ నాయకులు
9849741695

# స్మారక సదనం విలువ పెంచే పరిశోధనలు కావాలి



తెలంగాణ యోధుల మ్యూజియం 'అమర జ్యోతి'ని ముఖ్యమంత్రి కేసీఆర్ జాతికి అంకితం చేశారు. ఇక ఆ స్మారక సదనాన్ని నిజమైన, ఆకర్షణీయమైన స్ఫూర్తి కేంద్రంగా తీర్చిదిద్దుకునే బాధ్యత పరిశోధకులపైన ఉంది. అమరజ్యోతి భవనం లోపల ఆయా అమరుల స్మారకాలు, రచనలు, ప్రసంగాల ఆడియో వీడియో క్లిప్పులను చూసి తెలంగాణ యువత స్ఫూర్తి పొందే విధంగా పరిశోధన జరగాలి. అలాగే అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి. ముఖ్యంగా నాలుగు కోణాల్లో పరిశోధనలు సాగించి ప్రదర్శనలు నిర్వహిస్తే ప్రయోజనం ఉంటుంది. అవి: 1) అమరుల స్మారకాల ప్రదర్శన, 2) అమరుల పోరాట ఘట్టాల ప్రదర్శన, 3) అమరుల కథనాల ప్రదర్శన, 4) అమరుల గాథల ప్రదర్శన.అమరుల స్మారకాల ప్రదర్శనలో భాగంగా ప్రత్యేకమైన గ్యాలరీలలో 1879–2014 మధ్య, అంటే ఆ 135 సంవత్సరాల కాలంలో తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వందలు, వేలాది అమరుల ఫోటోలు, చిత్రాలు, విగ్రహాలు, వారి ఇళ్ళు, వారు పోరాడిన స్థలాలు, అమరత్వం పొందిన స్థలాలు, వారి సంతకాలు, లేఖలు, డైరీలు, రచనలు మొదలైనవి సేకరించి ప్రదర్శనకు పెట్టాలి. అలాగే అమరుల పోరాట ఘట్టాల ప్రదర్శనను ఆకర్షణీయంగా మలచడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి. ఇందుకోసం ఆయా పోరాట ఘట్టాలు జరిగిన ప్రదేశాలపై సేకరించగలిగిన ఆడియో వీడియో క్లిప్పింగులను చొప్పించుకుంటూ కొత్తగా కూడా నిష్ణాతులతో షూటింగ్ చేయించి ప్రేక్షకులకు స్ఫూర్తిని కలిగించే విధంగా ఏర్పాట్లు చేయాలి. ఇందుకు ఏ.ఆర్ (ఆగ్మెంటెడ్ రియాలిటీ), వి.ఆర్ (వర్చ్యువల్ రియాలిటీ), ప్రొజెక్షన్ మ్యాపింగ్, వాక్ త్రూ మొదలైన టెక్నాలజీలను వాడాలి. ఇప్పటికే ఇలాంటి టెక్నాలజీలను అహ్మదాబాద్‌లోని దండి కుటీర్ (ఉప్పు సత్యాగ్రహం) మ్యూజియంలో, ఢిల్లీలోని ప్రధానమంత్రి సంగ్రహాలయంలో వినియోగించారు. అలాగే ఈ ప్రదర్శనలో కథనాలనూ భాగం చేయాలి. ఒక్కో పోరాట ఘట్టానికి సంబంధించి ఆ పోరాటంలో పాల్గొన్న వీరుల రాతపూర్వక కథనాలు, ఆడియో కథనాలు, వీడియో కథనాలు, కొందరు పోరాట యోధులు రచించిన పుస్తకాలు కూడా అందుబాటులో ఉన్నాయి. మన అదృష్టంకొద్దీ ఇంకా పలువురు పోరాట యోధులు బతికి ఉన్నారు కాబట్టి వారి కథనాలను కొత్తగా రికార్డు చేయవచ్చు. ఇలాంటి కథనాలు ఆయా పోరాట ఘట్టాలకు సంబంధించిన సాధికారిక సమాచారాన్నివ్వడం మాత్రమే కాకుండా వీక్షకులకు స్ఫూర్తినిస్తాయి. ఇప్పటికే అమరజ్యోతి భవనంలో ఉన్న గ్రంథాలయాన్ని ఈ కోణంలో అభివృద్ధి చేయాలి. గత శతాబ్దన్నర కాలంలో ఆయా తెలంగాణ పోరాట ఘట్టాలను పలువురు కవిగాయకులు గానం చేశారు, గాథలుగా ప్రదర్శించారు. ఈ ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇది పోరాట వారసత్వ సంస్కృతి. ఇది ఇలాగే కొనసాగి భావి తరాలకు స్ఫూర్తినివ్వాలంటే ఆయా గాథలను సేకరించి, భద్రపరిచి, ఆసక్తి గలవారికి అందుబాటులో ఉంచాలి. అదే విధంగా తెలంగాణలో జరిగిన కొన్ని పోరాటాలు దేశ పోరాట చరిత్రలోనూ, మరికొన్ని ప్రపంచ పోరాట చరిత్రలోనే అరుదైనవి. వాటిపై విషయ నిపుణులు గ్రంథాలు రచించారు. వాటిని కూడా పరిశోధకులకు, విద్యార్థులకు, సందర్శకులకు అందుబాటులో ఉంచాలి. ఈ నాలుగు కోణాల్లోనూ నాలుగు రకాలైన కృషి శాస్త్రీయంగా, సమగ్రంగా జరగడానికి విషయ నిపుణులతో ఒక సెర్చ్ కమిటీ ఏర్పాటు చేయాలి. ఈ కమిటీ ఆయా పోరాట ఘట్టాలు జరిగిన ప్రదేశాలను సందర్శించాలి. పోరాట యోధుల ఫోటోలను, స్మారకాలను, రచనలను, ఆడియో–వీడియో క్లిప్పులను సేకరించాలి. అవసరమైనచోటల్లా ఖాళీలను పూరించే షూటింగులు చేయించాలి. అధునాతన టెక్నాలజీలను వాడాలి. చివరిగా అమరజ్యోతి భవనాన్ని సందర్శించినవారు చిన్న కాగితం మీద ఉండే బార్ కోడ్, క్యూఆర్ కోడ్‌ను తమ సెల్‌ఫోనుల్లో ఫోటో తీసుకుని తెలంగాణ అమరుల త్యాగాలకు సంబంధించిన విజ్ఞానాన్ని అప్పటికప్పుడే పొందేలా ఏర్పాట్లు చేయాలి. విషయ నిపుణుల సెర్చ్ కమిటీని స్టేట్ ఆర్కైవ్స్, పురావస్తు శాఖ, తెలుగు విశ్వవిద్యాలయం, సాంస్కృతిక శాఖ తదితర సంస్థల భాగస్వామ్యంతో గాని, లేదా ఏదో ఒక సంస్థ సమగ్ర పర్యవేక్షణలో గాని నియమించవచ్చు. లేదా ఒక స్వతంత్ర సెర్చ్ కమిటీని కూడా నియమించవచ్చు. ఈ ప్రయత్నం అనుకున్నట్టు జరిగితే తెలంగాణ భావి తరాలు తమ పోరాట వారసత్వాన్ని స్ఫూర్తిగా తీసుకుని తమకు తాము మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలు, దేశాల ప్రజలకు కూడా ఆదర్శప్రాయంగా నిలబడగలుగుతారు.

## నేడు మచిలీపట్నం న్యాయవాదుల విధుల బహిష్కరణ..




మచిలీపట్నం టౌన్ జూలై 3 : ప్రజాపాలన :. గుడివాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది తుమ్మలచర్ల శ్రీనివాసులు పై గుడివాడ టూ టౌన్ పోలీస్ వారు అక్రమంగా బనాయించిన ఎస్సీ ఎస్టీ కేసుకు నిరసనగా మచిలీపట్నం, అవనిగడ్డ విజయవాడ తదితర కోర్టుల న్యాయవాదులు పోలీసు వారి దుశ్చర్యలకు నిరసనగా నేడు విధులు బహిష్కరించి సదరు న్యాయవాది శ్రీనివాసులు పై పెట్టిన అక్రమ కేసులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుంగల హరిబాబు, ప్రధాన కార్యదర్శి కొట్టి రఘురాం , సీనియర్ న్యాయవాది రఫీ , ఉపాధ్యక్షులు మట్టా వెంకట సుబ్బారావు , మాదివాడ నరసింహారావు , పరసా మధుగారు సూర్య ప్రకాష్ , సత్యనారాయణ జివిఎల్ నరసింహారావు , బూరగడ్డ అశోక్ కుమార్ తదితర సీనియర్ జూనియర్ న్యాయవాదులు మచిలీపట్నం న్యాయవాద సంఘ గుమస్తా సంఘ అధ్యక్షులుశ్రీ పణి , తదితర సభ్యులు పాల్గొని పోలీసు వారి చర్యలను ఖండించడం జరిగింది

## దాచేపల్లి లో కళ్యాణ కానుక అందజేత..



దాచేపల్లి :దాచేపల్లిలోని మన్సూర్ షా పేట లో కళ్యాణ కానుకని చింతలపూడి బ్రదర్స్ అందజేశారు. షేక్ ఖాసిం సాహెబ్, మస్తాన్ బి ల కుమార్తె సుమమ్య కి బంగారు ఉంగరాన్ని, పట్టుచీర, సారెను పెళ్లి కుమార్తె సుమమ్యకు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, అన్నయ్య చింతలపూడి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వధువు కు పెళ్ళికానుకని ఇవ్వడం జరిగిందన్నారు. గురజాల నియోజకవర్గంలో కళ్యాణ కానుక కోసం వారం రోజుల ముందే పల్నాడు హాస్పిటల్స్ లో పెళ్లి కుమార్తె ఆధార్, పెళ్లి కార్డు ఇచ్చి ఊరు పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇది పార్టీ లకు, కులాలకు, మతాలకు సంబంధించిన కార్యక్రమం కాదని కుల, మతాలు పార్టీల కతీతంగా చేస్తున్న కళ్యాణ కానుక కార్యక్రమాన్ని పేద, మధ్య తరగతి కుటుంబాలు వినియోగించు కోవాలన్నారు. ఆడబిడ్డలకు అండగా, అన్నగా నిలుస్తూ కళ్యాణ కానుక మొదలు పెట్టిన ఆనతి కాలంలోనే విశేష స్పందన వస్తుందని, అలాగే గర్భిణీ స్త్రీల కొరకు అమ్మ కోసం కార్యక్రమం కూడా జులై 1వ తేదీ న ప్రారంభించడం జరిగింది అని డాక్టర్ అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు , ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## 55 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 3 (ప్రజా పాలన ప్రతినిధి)నరసరావుపేట మండలంలోని పెట్లూరువారి పాలెం గ్రామంలో "కమ్యూనిటీ హాల్" భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు అంబటి రాంబాబు గారు, నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , డాక్టర్ గజ్జల బ్రహ్మ రెడ్డి , కెవిపి రామచంద్ర రావు కుటుంబం సభ్యులు మరియు గ్రామ ప్రజలతో కలిసి హాజరయ్యారు..ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 55 లక్షల అంచనాలుతో నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయటం జరిగింది, కేవీపీ రామచంద్ర రావు గారు 25 లక్షల రూపాయలు ప్రకటించగా నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కృషి మరియు సహాయ సహకారాలతో ప్రభుత్వ తరపున 30 లక్షలు రూపాయలు మొత్తం 55 లక్షల రూపాయలతో ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఎంపీపీ ,, జెడ్పిటిసి , ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ పెద్దలు, పార్టీ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదులపై విచారణ జరిపి చట్ట పరిధిలో న్యాయమందిస్తాం: జిల్లా ఎస్పీ పి జాషువా



మచిలీపట్నం టౌన్ జూలై 2 : ప్రజాపాలన :స్పందన కార్యక్రమంలో సమస్యలతో వచ్చిన ప్రజల వద్ద నుండి స్వయంగా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ.సమస్య ఏదైనా చట్ట పరిధిలో పూర్తిస్థాయి విచారణ జరిపి, పరిష్కారం అందించడానికి కృష్ణా జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళల సంసిద్ధంగా ఉంటుందని, సమస్య గూర్చి దిగులు పడకుండా ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ జాషువా అన్నారు. ఈరోజు స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, వారి ఫిర్యాదును సానుకూలంగా విని, నిర్ణీత సమయం లోపల చట్టపరిధిలో పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. పెడన మండలం, సేరివత్తర్లపల్లి గ్రామానికి చెందిన చీలి సుందరి అనే ఆమె ప్రస్తుతం విజయవాడలో నివాసం ఉ ంటున్నట్లు, వారికి తమ స్వగ్రామంలో ఇంటితో సహా స్థలం ఉన్నట్లు, సదర ఇంటిలో ఆమెకి ఇక కుమార్తె అయిన జి. సుశీల తన పిల్లలతో నివాసం ఉ ంటున్నట్లు, సదరు స్థలమును ఆక్రమించాలనే ఉద్దేశంతో చింతల రాజ్యలక్ష్మి అనే ఆమె ప్రయత్నం చేస్తున్నట్లు, అదేవిధంగా మచిలీపట్నం సివిల్ కోర్టు నందు ఫాల్స్ కేసు కూడా నమోదు చేసినట్టు, తమ గ్రామం నుండి ఫిర్యాది కుమార్తె తన వద్ద బాగోగులు చూసుకోవడానికి రాగా వారి గ్రామంలోని వారి స్థలంలో చింతల రాజ్యలక్ష్మి మరి కొంతమంది సహాయంతో వారి స్థలంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేసి వీరికి హక్కు లేదని బెదిరింపులకు గురి చేస్తున్నట్లు, రాజ్యలక్ష్మి అనే ఆమె వల్ల ఫిర్యాదికి ప్రాణహాని ఉ న్నట్లు ఎస్పీ గారికి ఫిర్యాదు చేయగా ఎస్పీ సదరు ఫిర్యాదును తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పెడన సర్కిల్ ఇన్స్పెక్టర్ ని ఆదేశించారు. కృత్తివెన్ను మండలం గుడిదిబ్బ దళితవాడ గ్రామానికి చెందిన సబ్బితి లక్ష్మీకాంతం అనే ఆమెకు సుమారు 30 సంవత్సరాలు క్రితం వివాహమైనట్లు, వారికి ముగ్గురు పిల్లలు సంతానం ఉన్నట్లు ఆమె భర్త కి పెళ్లి సమయంలో ఒక ఎకరం కట్నంగా ఇచ్చిన ఇంకా అదనపు కట్నం తేవాలని ఆమెను మానసికంగా మరియు శారీరకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు, అంతేకాకుండా ఫిర్యాది భర్త ఇతర మహిళలతో అక్రమ సంబంధం కొనసాగిస్తూ ఆమెను విచక్షణ రహితంగా కొడుతున్నట్లు, దానికి అతని కుటుంబ సభ్యులు కూడా అతన్ని ప్రోత్సహిస్తున్నట్లు, ఫిర్యాది గతంలో 15 సంవత్సరంలో కువైట్లో పనిచేసి డబ్బు మొత్తం తన భర్తకు పంపినట్లు ఆ డబ్బులు కూడా ఫిర్యాదు భర్త మరియు వారి కుటుంబ సభ్యులు వాడుకుని ఫిర్యాదికి ఇవ్వకుండా నీకు దిక్కున చోట చెప్పు అని బెదిరిస్తున్నట్లు, కావున తనకు న్యాయం చేయవలసిందిగా కోరుతూ ఎస్పీకి ఫిర్యాదు చేయగా ఎస్పీ సదరు ఫిర్యాదును దిశా డి.ఎస్.పికి బదిలీ చేసి ఆమెకు తగు న్యాయం చేయవలసిందిగా ఆదేశించారు.

## ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం: ఎమ్మెల్యే నిమ్మల, పొత్తూరి



నరసాపురం, జూలై 3 (ప్రజాపాలన ప్రతినిధి) :వర్షాకాలం సమీపించిన నేపథ్యంలో గోదావరి డ్రైయిన్ కాలువలకు సంబంధించిన లాకులకు షట్టర్లను బిగించి తక్షణమే మరమ్మతులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ పాలకొల్లు శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు, నరసాపుర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టరు ఎం. సూర్య తేజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని గోదావరికి ఆనుకుని ఉన్న పంట కాలువల లాకులకు షట్టర్లు బిగించలేని, కనీసం గ్రీజు మరమ్మత్తులు చేయించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని దీని కారణంగా సుమారు 30 వేల ఎకరాల ఆయకట్టుకు సంబంధించిన రైతులు నష్టపోతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కాలువ లాకులకు ఉన్న షట్టర్లకు మరమ్మత్తులు చేస్తారా లేక రైతులు ఆకుమడులు వేయడం మాని క్రాఫ్ హాలిడే ప్రకటించమంటారా అని ఆయన ప్రశ్నించారు. పొత్తూరి రామరాజు మాట్లాడుతూ కాలువ లాకులకు షట్టర్లు బిగించని కారణంగా గత సంవత్సరం జూలై నెలలో సంభవించిన వరదలకు పాలకొల్లు నరసాపురం ప్రాంతాలకు చెందిన రైతులు పంట పొలాలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారని అన్నారు. మాధవాయిపాలెం, లక్ష్మీపాలెం, నరసాపురం, నత్తలపాలెం, దర్భరేవు గ్రామాలలోని లాకులకు మరమ్మత్తులు చేపట్టిన కారణంగా గత సంవత్సరం వరదలకు పంట మునిగి తీవ్ర నష్టం వాటిల్లిందని ఆనాడు ప్రభుత్వం రైతులకు కనీసం పంట నష్టపరిహారం కూడా చెల్లించలేదని విమర్శించారు. లాకులకు తలుపులు లేని కారణంగా పంట పొలాలు, ఊర్లు నీట మునిగాయని వరద తగ్గిన 15 రోజులలో లాకులకు మరమత్తులు చేసి నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ మరమ్మతులు చేపట్టలేదని ఆయన విమర్శించారు. జూలై, ఆగస్టు నెలలలో గోదావరికి వరదలు వస్తాయని కానీ నేటి వరకు లాకులకు షట్టర్లను ఎందుకు బిగించలేదని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్ బటన్ నొక్కుతారు, హామీలు ఇస్తారు కానీ రైతులను మాత్రం పట్టించుకోరని రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయరని అన్నారు. ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రైతులు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి లాకులకు మరమ్మత్తులు చేపట్టి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చడానికి అన్నా క్యాంటీన్

### జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 3: ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చడంలో భాగంగాపేదవాడి ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. స్థానిక కాకినాడ రోడ్ లోగల ఎన్టీఆర్ స్మారకమందిరం కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం సుదూర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే పేదవారికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ సోమవారం రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు అ డప భరత్ కుమార్ ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన భోజనాలను రాష్ట్ర కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నదానం పంపిణీ చేశారు. ఎన్టీఆర్ ఆశయం ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలని దాన్ని నిజం చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ రద్దు చేసిన ఈ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేందుకు జగ్గంపేటలో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహ వద్ద ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, రాష్ట్ర మైనార్టీ విభాగం సెక్రెటరీ ఎండి కాజా, మండపాక అప్పన్న దొర, రాయి సాయి, బొండా రాజేష్, రాయి సాయి, బండారు నాని, బొండాడ రాజేష్, మారిశెట్టి గంగ, పంపన బోయిన అప్పాజీ, కొండ్రోతు కృష్ణ, తుమ్మల కిషోర్, నాగిరెడ్డి అనిల్, కొత్త నాగ పండు, వానశెట్టి శ్రీను, సుంకర రవి, ఈశ్వరరావు, గొర్ల వీరబాబు,, ముక్కా పాలు బాబు, కేసు బోయిన నాగేశ్వరరావు(చిన్ని) సాంబేరపువెంకటేశ్వరరావు బండారు సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు



భీమవరం, జూలై 3 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక టూటౌన్ లోని శ్రీ రామలింగేశ్వరస్వామి వారి ఆలయం (సుబ్బారాయుడి గుడి) నూతన నిర్మాణానికి రూ. కోటి 50 లక్షల సిజిఎఫ్ నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. ఆలయ నూతన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసును ఆలయ పాలకవర్గం సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకుంటున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి కోటి 50 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. త్వరలోనే నూతన ఆలయ నిర్మాణానికి సంబంధించి పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో డి కృష్ణంరాజు, పాలకవర్గం కోరసిక లక్ష్మీనారాయణ, దాలా అప్పన్న, ఉయ్యూరి సత్యవతి, గుండు రమణ, సోమనాథం, నిమ్మల బాలసుబ్రమణ్యం, వేంద్ర లక్ష్మి, ధనాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరులో పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్.



పొన్నూరు జూలై03( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు మున్సిపల్ పరిధిలో సోమవారం ప్రత్యేక పారిశుద్ధ్యం డ్రైవ్ మున్సిపల్ కమిషనర్ నయుం అహ్మద్ ఆధ్వర్యంలో జరిగింది. దీనిలో భాగంగా సచివాలయం11 వార్డులు20 %డ% 22 రావు గారి బజారు, ముబారక్ నగర్, కమ్యూనిటీ హాల్ బజార్లు వాటి అనుబంధ బజారులో మురుగు కాలువల పూడికతీత, పిచ్చి మొక్కలు తొలగించుట ట్రాక్టర్ తో పెద్ద పెద్ద చెత్తాచెదారాలు తొలగించుట అలానే మురుగు కాలవలో దోమల మందు చల్లించుటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ నాయుం అహ్మద్ మాట్లాడుతూ గృహ యజమానులు తమ వ్యర్థాలను రోడ్లపై వేయరాదని మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు వారికి అందించి పట్టణ పారిశుద్ధ్యనికి సహకరించాలని కోరారు. సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తోపాటు వార్డు సచివాలయ శానిటరీ అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పొన్నూరులో ప్రపంచ మెకానిక్స్ డే కార్యక్రమం




పొన్నూరు జులై03( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణంలో "మా బైక్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్" సభ్యులు సోమవారం ప్రపంచ మెకానిక్స్ డే ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్పీపి రోడ్డు నుంచి జీవించి రోడ్డు అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ ప్రదర్శన గావించి ప్రపంచ మెకానిక్స్ డే ప్రాధాన్యతను ర్యాలీలో ప్రజలకు వివరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ కాలేషా మాట్లాడుతూ దశాబ్దాలుగా బైక్ మెకానిక్ నే నమ్ముకొని జీవనోపాధిగా పనిచేస్తున్నామని ప్రభుత్వం బైక్ మెకానిక్ లకు ప్రత్యేక ఆటోనగర్ ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రత్యేక బైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులకు ఇన్సూరెన్స్, వివిధ ప్రభుత్వ పథకాలను వర్తింప చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సెక్రెటరీ సుభాని, ట్రెజరీ రియాజ్ సభ్యులు పాల్గొన్నారు.

## గురుపూర్ణిమ సందర్భంగా ప్రత్యేక పూజ అన్నదాన కార్యక్రమాలు



పొన్నూరు జూలై03( ప్రజా పాలన ప్రతినిధి) :గురుపౌర్ణమి సందర్భంగా స్థానిక జి బి సి రోడ్డు లోని సద్గురు శ్రీ షిరిడి సాయిబాబా మందిరం నందు సోమవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్ర మాలు జరిగాయి .ఈ సందర్భంగా ప్రత్యేక పూజలతో పాటు కాకడ హారతి పంచామృత అభిషేకము అష్టోత్తర పూజా కార్యక్రమాలు బాబా వారి దర్శనము భజన హారతి సాయం సంధ్యా హారతి పల్లకి సేవ సేజ్ హారతి అభిషేకం ధూప్ హారతి లతోపాటు అన్నదాన కార్యక్ర మాలు నిర్వహించడం జరిగింది. అన్నదాన కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొన డం జరిగింది .కార్యక్రమాలకు భక్తులు వేలాదిగా పాల్గొని బాబా వారి ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. షిరిడి సాయిబాబా మందిర కమిటీ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.


# పిఠాపురం నుంచి పవన్..?



రాజమండ్రి, జూలై 1, :ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాపు రాజకీయాలు కాక పుట్టిస్తున్నాయి. పవన్‌కి వరుస లేఖలతో పొలిటికల్ స్క్రీన్ పై హీట్ పెంచారు ముద్రగడ. నాలుగు రోజుల క్రితం కాకినాడలో మాట్లాడుతూ.. కులాన్ని వాడుకుని నాయకులూ ఎదుగుతున్నారు తప్ప కులం ఎదగడంలేదని కామెంట్ చేశారు జనసేనాని. ఆ వ్యాఖ్యలు ముద్రగడకు గట్టిగానే గుచ్చుకున్నాయట. కాపు ఉద్యమ కాడి నేను వదిలేస్తే? మీరు ఎత్తుకుని రిజర్వేషన్ ఫలాలు ఎందుకు అందించలేదని రివర్స్ కౌంటర్ ఇచ్చారు. కాపు ఓటర్లే కేంద్రంగా ఆ వేడి అలా కొనసాగుతుండగానే?. ఇప్పుడు పవన్‌కళ్యాణ్ ఈసారి ఎక్కడి నుంచి పోటీ చేస్తారన్న చర్చ మొదలైంది. ఆ క్రమంలోనే ముందుకు వచ్చిన పేరు పిఠాపురం. ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద కాపు ఓటర్లు ఎక్కువగా ఉన్న అసెంబ్లీ నియోజకవర్గం పిఠాపురం. ఇక్కడి నుంచే ఈసారి పవన్ బరిలో ఉంటారన్న ప్రచారం జోరుగా జరుగుతోంది. దానికి తగ్గట్టుగానే అక్కడ గ్రౌండ్ వర్క్ కూడా జరుగుతున్నట్టు చెప్పుకుంటున్నారు. 2009లో పీఆర్పీ ఇక్కడ నుంచి గెలవడం, గత ఎన్నికల్లో జనసేన నుంచి పోటీచేసింది నామమాత్రపు అభ్యర్థి అయినా ఓట్లు చెప్పుకోతగ్గ రీతిలో రావడంతో ఇది సేఫ్ అని లెక్కలు వేస్తున్నాయట పార్టీ వర్గాలు. ఇప్పటికే రెండుసార్లు అంతర్గతంగా సర్వే కూడా నిర్వహించినట్లు టాక్ ఉంది. పవన్ కళ్యాణ్ కూడా వారాహి యాత్రలో మాట్లాడుతూ? అవసరమైతే పిఠాపురంలో పార్టీ ఆఫీసు పెడతానని, ఇక్కడే ఉంటానని ప్రకటించారు. అందుకే ఈసారి తమ నాయకుడు పిఠాపురం నుంచే బరిలో దిగుతారని అంచనాకు వస్తున్నారు కార్యకర్తలు. యాత్రలో ఏ నియోజకవర్గానికి ఇవ్వనంత ఎక్కువ సమయం ఇక్కడ కేటాయించారు పవన్. ఇవన్నీ చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో పవన్ పిఠాపురం బరిలో ఉండే అవకాశం గట్టిగానే ఉందని అంచనా వేస్తున్నాయి రాజకీయ వర్గాలు. దీన్నే తనకు అనుకూలంగా మల్చుకోవాలనుకుంటున్నారట ముద్రగడ. పవన్‌కు గట్టి కౌంటర్స్ వేయడం, లేఖాస్త్రాలు సంధిస్తూ కాలు దువ్వడం ద్వారా.. అధికార పార్టీని ఆకట్టుకోవాలనుకుంటున్నారట. జన సేనాని నిజంగానే పిఠాపురం బరిలో దిగితే ఆయనకు దీటైన ప్రత్యర్థిగా తానే కనిపించాలని, అప్పుడు వైసీపీ పిలిచి టిక్కెట్ ఇస్తుందని అనుకుంటున్నారట ముద్రగడ. తుని రైలు దహనం కేసు కొట్టేయడంతో పొలిటికల్ రీఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమయ్యారు పద్మనాభం. సొంత నియోజకవర్గం ప్రత్తిపాడు నుంచి పోటీ చేసేది లేదని గతంలోనే శపథం చేసి ఉన్నందున ఈసారి పిఠాపురం వైపు చూస్తున్నారాయన. అక్కడ అధికార పార్టీ తరపున పోటీ చేసేందుకు ఎంపీ వంగా గీత సన్నాహాలు చేసుకుంటున్నారు. ఆమెకు ప్రత్యామ్నాయంగా? పవన్ మీద దీటైన అభ్యర్థిగా తానే కనిపించాలనుకుంటున్నారట ముద్రగడ. వారాహి యాత్రలో ఉన్న పవన్‌ను టార్గెట్ చేస్తే తన సత్తా ఏంటో కూడా వైసీపీకి తెలుస్తుందని అనుకుంటున్నారట కాపు ఉద్యమ నేత. అంటే? ఒకే దెబ్బకు రెండు పిట్టల ఫార్ములాను అమలు చేస్తూ?. ఒకవైపు పవన్‌ను టార్గెట్ చేయడం, అదే సమయంలో వైసీపీ నాయకత్వానికి తానే దీటైన అభ్యర్థిగా కనిపించి వాళ్ళకై వాళ్ళే పిలిచి సీటిచ్చేలా చేసుకోవాలనుకుంటున్నారట ముద్రగడ. అందుకు తగ్గట్టుగానే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ప్లే చేస్తున్నట్టు చెప్పుకుంటున్నాయి రాజకీయ వర్గాలు. మొత్తానికి పవన్ చేస్తున్న ఇన్ డైరెక్ట్ స్పీచ్‌కు డైరెక్ట్ అటాక్ ఇచ్చి ఉనికి కాపాడుకోవాలనుకుంటున్నారట పద్మనాభం. ఈసారి ఎన్నికల్లో మనం తలపడదాం?ఎవరి సత్తా ఏంటో తేల్చేసుకుందామని కౌంటర్ ఇచ్చేశారు. మరి ఈక్వేషన్స్ ఏ మేరకు వర్క్ అవుట్ అవుతాయో? ఎవరెవరు ఎక్కడి నుంచి బరిలో ఉంటారో చూడాలి. ఒకవేళ ఇద్దరూ పిఠాపురంలో తలపడితే మాత్రం పోరు యమ రంజుగా ఉంటుందనడంలో సందేహం లేదంటున్నారు పరిశీలకులు.

# అమరావతిపై రాహుల్ కీలక నిర్ణయం

## రంగంలోకి ప్రియాంక



విజయవాడ, జూలై 3, :ఏపీ కేంద్రంగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం కీలక అడుగులు వేస్తోంది. ఏపీ రాజధానిగా అమరావతికి కట్టుబడి ఉన్నామని ఇప్పటికే స్పష్టం చేసిన కాంగ్రెస్ నాయకత్వం..ఇప్పుడు అదే అంశంతో ఏపీ రాజకీయాల్లో ప్రధాన భూమిక పోషించాలని భావిస్తోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలోనూ కార్మికులకు మద్దతుగా నిలవాలని నిర్ణయించింది. దీనికి తాజాగా పార్టీ ముఖ్య నేతలకు రాహుల్ గాంధీ దిశా నిర్దేశం చేయనున్నారు. తమ కార్యాచరణ ఖరారు చేసారు. తెలంగాణ కాంగ్రెస్ నిర్వహించిన ఖమ్మం సభలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఢిల్లీ తిరుగు ప్రయాణంలో గన్నవరంలో కొంత సేపు చర్చించారు. గన్నవరం విమానాశ్రయంలో ఏపీకి చెందిన కాంగ్రెస్ నేతలతో సమావేశమయ్యారు. ఆ సమయంలో ఏపీ రాజకీయాల పైన చర్చించారు. విశాఖ స్టీల్ ట్ విషయంలో రాహుల్ మరోసారి పార్టీ విధానం స్పష్టం చేసారు. అమరావతి ఏకైక రాజధానిగా అమరావతికి కట్టుబడి ఉన్నామని తేల్చి చెప్పారు. త్వరలో ప్రియాంక అమరావతిలో పర్యటిస్తారని..భూములిచ్చిన రైతులకు మద్దతుగా నిలుస్తారని రాహుల్ వెల్లడించారు. ఏపీకి రాజధాని లేకపోవటం బాధాకరమని వ్యాఖ్యానించారు అమరావతిలో ప్రభుత్వం తాజాగా అమలు చేస్తున్న నిర్ణయాలను పార్టీ నేతలకు రాహుల్ కు వివరించారు. విభజన చట్టంలోని హామీల అమలు.. పోలవరం ప్రాజెక్టు పనులు.. రాజధాని నిర్మాణం.. ప్రత్యేక హోదా వంటి అంశాల్లో ఏపీకి అన్యాయం జరుగుతోందని పార్టీ నేతలకు రాహుల్ ను నివేదిక రూపంలో అందచేసారు. కేంద్రంలోకి అధికారంలోకి రాగానే ప్రతీ ఒక్క హామీని నెరవేర్చి ఏపీకి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని రాహుల్ గాంధీ వారికి భరోసా ఇచ్చారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వటానికి కట్టుబడి ఉన్నామని మరోసారి స్పష్టం చేసారు. ఇదే సమావేశంలో కేంద్రంలోని అధికార బీజేపీతో ఏపీ లోని రాజకీయ పార్టీల సంబంధాల పైనా రాహుల్ పార్టీ నేతలతో కీలక వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. విశాఖ సభలో రాహుల్:రాష్ట్రంలో వైసీపీ.. తెలుగుదేశం..జనసేన పార్టీలు ఏం చేస్తున్నాయి..ఆ పార్టీల పైన ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఉందనే కోణంలో పార్టీ నేతలను రాహుల్ ఆరా తీసారు. ఈ మూడు పార్టీలు బీజేపీతో కలిసే ఉన్నాయని.. రాష్ట్రంలో మాత్రం గందరగోళంగా వ్యవహరిస్తున్నా యని పార్టీ నేతలు రాహుల్ కు వివరించారు. ఇదే సమయంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మికులకు సంఘీభావం తెలిపేందుకు వచ్చే నెలలో విశాఖ సభలో పాల్గొటానని రాహుల్ వెల్లడించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణకు తమ పార్టీ వ్యతిరేకమని స్పష్టం చేసారు. పార్టీ పరంగా కార్యక్రమాలు రాష్ట్రంలో వేగవంతం చేయాలని రాహుల్ ఏపీ నేతలకు నిర్దేశించారు.

# మహారాష్ట్రలో కమలం సర్జికల్ స్ట్రైక్స్

సర్జికల్ స్ట్రైక్ గురించి తెలుసుగా. ఉన్నట్టుండి మెరుపు దాడులు చేయడం. బార్డర్‌లోనే కాదు. రాజకీయాల్లోనూ సర్జికల్ స్ట్రైక్‌లుంటాయి. మహారాష్ట్ర ఇందుకు ఉదాహరణ. రెండేళ్లలో రెండు దాడులను ఎదుర్కొన్నాయి ఇక్కడి పాలిటిక్స్. బీజేపీ మైండ్‌గేమ్‌తో దెబ్బకి సీన్ అంతా మారిపోయింది. మహారాష్ట్ర వికాస అఘాడి పేరిట సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు కాగా...కేవలం రెండేళ్లలో రెండు పెద్ద దెబ్బలు కొట్టింది బీజేపీ. మొదటి దెబ్బకు ప్రభుత్వం కూలిపోయింది. ఇప్పుడు రెండో దెబ్బకి ప్రతిపక్ష కూటమి పునాది కదిలిపోయింది. ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్‌పై మేనల్లుడు అజిత్ పవార్ తిరుగుబాటు చేశారు. నాయకత్వం విషయంలో చాన్నాళ్లుగా అసంతృప్తిగా ఉన్నారని పైకి చెబుతున్నా...లోపల జరిగింది మాత్రం వేరే. శివసేనలో ఉన్న అసంతృప్తి నేత ఏక్‌నాథ్ శిందేకి గాలం వేసి ఆ పార్టీని చీల్చిన బీజేపీ...ఆ తరవాత ఎన్‌సీపీ ని టార్గెట్ చేసింది. ఇలా కూటమిలోని రెండు పార్టీలనూ దెబ్బ కొట్టింది. అజిత్ పవార్ తిరుగుబాటుతో ఎన్‌సీపీ కి గట్టి దెబ్బే తగిలింది. మహారాష్ట్రలో తమకు ప్రతిపక్షం అనేదే లేకుండా చేసుకోవాలని ప్లాన్ చేసుకున్న బీజేపీ...దాన్ని కరెక్ట్‌గా అమలు చేసింది. అజిత్ పవార్‌తో పాటు 9 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ మేరకు బీజేపీకి గట్టి పట్టు దొరికినట్టే. మెజార్టీ బాగానే పెరుగుతుంది. ఇప్పటికే 125 మంది ఎమ్మెల్యేల బలం ఉన్న బీజేపీకి కొత్త మంత్రులూ తోడైతే సులువుగా మెజార్టీ సాధించేస్తుంది. ఓవరాల్‌గా రాష్ట్ర రాజకీయాల్ని శాసించే పొజిషన్ వచ్చేస్తుంది. ఈ ఊహించని పరిణామం జరగక ముందే మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని హింట్ ఇచ్చారు. అటు ముఖ్యమంత్రి శిందే కూడా ఢిల్లీకి వెళ్లి బీజేపీ పెద్దలతో సంప్రదింపులు జరిపారు. నిజానికి అజిత్ పవార్ గనక తమ వర్గంలోకి ఎంటర్ అవ్వాలని చూస్తే...తాము ఎగ్జిట్ అయిపోతామని శిందే బీజేపీ హైకమాండ్‌తో చెప్పినట్టు సమాచారం. కానీ..ఇప్పుడు ఆయన స్వరం మారిపోయింది. "ఇద్దరు డిప్యూటీ సీఎంలతో మహారాష్ట్రలో ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పాటైంది" అని కామెంట్స్ చేశారు శిందే. చీలిపోయిన ప్రతిపక్ష పార్టీలను ఏకం చేసేందుకు శరద్ పవార్ గట్టిగానే ప్రయత్నించారు. అటు శిందే మాత్రం ఈ కూటమిని చీల్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పోటీలో చివరికి శిందే పైచేయి సాధించారు. ప్రస్తుతానికి అజిత్ పవార్‌కి 40 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్నట్టు తెలుస్తోంది. ఫిరాయింపుల చట్టం నుంచి తప్పించుకోవాలంటే 36 కన్నా ఎక్కువ మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. అయితే...అటు ఎన్‌సీపీ మాత్రం అజిత్ పవార్‌పై అనర్హతా వేటు వేసేందుకు న్యాయ పోరాటం చేసే అవకాశాలున్నాయి. మరి ఇంత చేసిన బేజీపీ...ఇది ఊహించకుండా ఉంటుందా..? దానికీ ఏదో మార్గం వెతుక్కునే ఉంటుంది. మొత్తానికి మాస్టర్ స్ట్రోక్‌తో మహారాష్ట్ర రాజకీయాల్ని తన గుప్పిట్లోకి తెచ్చుకుంది బీజేపీ. మహారాష్ట్రలో జరిగిన పరిణామాలపై ఎన్‌సీపీ చీఫ్ శరద్ పవార్ స్పందించారు. రెండ్రోజుల క్రితమే ప్రధాని మోదీ ఎన్‌సీపీ ని ఓ అవినీతి పార్టీ అని విమర్శించారని, ఇంతలోనే అదే పార్టీకి చెందిన లీడర్స్‌ని చేర్చుకున్నారని విమర్శించారు. కొంత మంది ఎమ్మెల్యేలకు మంత్రి పదవి దక్కడం సంతోషంగానే ఉందని అన్నారు. శిందే ప్రభుత్వంతో చేరి తమపై ఉన్న కేసులన్నింటినీ మాఫీ చేయించుకున్నారని సెటైర్లు వేశారు. "రెండ్రోజుల క్రితమే ప్రధాని మోదీ మాది అవినీతి పార్టీ అని విమర్శించారు. ఇప్పుడదే పార్టీ లీడర్స్‌ని ప్రభుత్వంలోకి ఆహ్వానించారు. అజిత్ పవార్ వెన్నుపోటు పొడిచాడు. నాతో కనీసం మాట్లాడలేదు. ఈ సారి నేను ఎలాంటి గూగ్లీ వేయలేదు. నాకు చాలా మంది నేతల నుంచి కాల్స్, మెసేజ్‌లు వస్తున్నాయి. నాకిదేమీ కొత్త కాదు. 1980లో నా పార్టీ 58 మంది ఎమ్మెల్యేలతో లీడ్‌లో ఉంది. ఆ తరవాత అందరూ వెళ్లిపోయారు. కేవలం ఆరుగురు ఎమ్మెల్యేలు మాత్రమే నాకు మిగిలారు. అయినా నేను వెనకడుగు వేయలేదు. ఆ సంఖ్యను పెంచుకున్నాను"జులై 6వ తేదీన తదుపరి కార్యాచరణపై పార్టీ మీటింగ్ ఏర్పాటు చేశారు శరద్ పవార్. ఆ రోజు అందరి నేతలతోనూ చర్చించనున్నారు. పార్టీలో చేయాల్సిన మార్పులపైనా ప్రస్తావించనున్నట్టు వెల్లడించారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన అజిత్ పవార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్‌సీపీ లోని అందరు ఎమ్మెల్యేలూ శిందే వైపే ఉన్నారని తేల్చి చెప్పారు. అంతే కాదు. ఎన్‌సీపీ పార్టీ పేరు, గుర్తుతోనే రానున్న ఎన్నికల్లో బరిలోకి దిగుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే శివసేన విషయంలో ఇది జరగ్గా...ఇప్పుడు అదే సమస్యలో ఎన్‌సీపీ కి ఎదురవుతోంది. చాలా రోజులుగా చర్చించిన తరవాతే ఈ నిర్ణయం తీసుకున్నాని వెల్లడించారు అజిత్ పవార్. ఏం చేసినా అదంతా అభివృద్ధి కోసమే అని తెలిపారు. "ఎన్‌సీపీ పార్టీ మొత్తం శిందే ప్రభుత్వంలో చేరినట్టే లెక్క. ఆ పార్టీ పేరు, గుర్తుతోనే ఎన్నికల్లో పోటీ చేస్తాం. మేం మాత్రమే వాటిని వాడుకుంటాం. దేశ, రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి మార్పులు జరిగినా వాటన్నింటినీ గమనిస్తూ వచ్చాం. అభివృద్ధికే ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించుకున్నాకే ఎన్‌సీపీ నుంచి బయటకు వచ్చేశాం. త్వరలోనే మంత్రివర్గ విస్తరణ జరుగుతుంది. ఎన్‌సీపీ నుంచి వచ్చేసిన నేతల్లో మరి కొందరికి మంత్రి పదవులు దక్కుతాయి'.

## 25 నియోజకవర్గాలకు కొత్త ఇన్ ఛార్జ్ లు

(మొదటి పేజీ తరువాయి)

పొత్తులు పూర్తయిన, కాకున్నా అన్ని నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థులను ఎంపిక చేయాలన్న యోచనలో చంద్రబాబు ఉన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే దాదాపు 70 నుండి 80 మంది అభ్యర్థులను అధిష్టానం ఎంపిక చేసింది. వీరిందరికీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో నియోజకవర్గాల్లో మకాం వేసి ఎన్నికల కార్యాచరణను ప్రారంభించారు. ఇంకోవైపు యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇకపై నియోజకవర్గ ఇంఛార్జ్‌లు ఉండరని, ఇక నేరుగా అభ్యర్థులే ఉంటారని స్పష్టం చేశారు. దీంతో నియోజకవర్గ ఇంఛార్జ్‌లే దాదాపుగా అభ్యర్థులుగా ఎంపికవుతారన్న భావన నేతల్లో ఉంది. ప్ర ధానంగా రిజర్వ్‌డ్ స్థానాల్లో గతానికి భిన్నంగా అభ్యర్థు లను ఎంపిక చేస్తున్నారు. గిరిజన, హరిజన వర్గాలకు సంబంధించిన ఉన్నత ఉద్యోగులు, విద్యావంతులకు అవకాశం కల్పించాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే కొత్త నియామకాలు జరుగుతున్నాయి ఎన్నికల నాటికి పూర్తిగా అభ్యర్థుల ఎంపిక జరిగితే ఫలితం తమకు అనుకూలంగా ఉంటుందన్న భావనలో టీడీపీ అధిష్టానం ఉంది. ఈ మేరకే అభ్యర్థులను ఎంపిక చేస్తూ వస్తోంది. రానున్న దసరా నాటికి ఈ కసరత్తును పూర్తి చేసి మేనిఫెస్టోను విడుదల చేసి ఎన్నికలకు వెళ్లాలన్న యోచనలో అధినాయకత్వం ఉంది. రెబల్స్‌కు ఆస్కారం లేకుండా తెలుగుదేశం పార్టీ ముందు జాగ్రత్తలు తీసుకుంటూ ఆయా నేతలకు ఇతర అవకాశాలు, పదవులపై స్పష్టమైన హామీని ఇస్తోంది.

## రాంగ్ సిగ్నలింగ్ వల్లే ఒడిశా రైలు దుర్ఘటన..!

(మొదటి పేజీ తరువాయి)

గతేడాది సైతం ఇదే తరహా దుర్ఘటన జరిగిందని నివేదిక పేర్కొన్న సేఫ్టీ కమిషన్.. గతంలో లోపాన్ని సరి చేస్తే ప్రమాదం జరిగేది కాదని రైల్వే సేఫ్టీ కమిషన్ రైల్వే బోర్డుకు సమర్పించిన స్వతంత్ర విచారణ నివేదికలో పేర్కొంది. రాంగ్ వైరింగ్, సిగ్నలింగ్, సర్క్యూట్‌లో లోపాలు ప్రమాదానికి కారణమని కమిషన్ నివేదికలో తెలిపింది. 2022 మే 16న సౌత్ ఈస్టర్న్ రైల్వేలోని ఖరగ్‌పూర్ డివిజన్‌లో రాంగ్ వైరింగ్, కేబుల్‌లో లోపాల కారణంగా ఇలాంటి ఘటనలే జరిగిందని కమిషన్, ఈ సంఘటన తర్వాత రాంగ్ వైరింగ్ సమస్య పరిష్కారానికి దిద్దుబాటు చర్యలు తీసుకొని ఉన్నట్లయితే బహనగ బజార్ వద్ద ప్రమాదం జరిగి ఉండేదని కాదని నివేదికలో అభిప్రాయపడింది. సైట్‌లో కంప్లీషన్ సిగ్నలింగ్ వైరింగ్ రేఖా చిత్రాలు, ఇతర డాక్యుమెంట్‌లు, సిగ్నలింగ్ సర్క్యూట్‌ల అక్షరాలను అప్‌డేట్ చేసేందుకు ఓ డ్రైవ్‌ను ప్రారంభించాలని, మార్పుల కోసం ప్రామాణిక పద్ధతులను అనుసరించాలని సూచించింది. సిగ్నలింగ్ సర్క్యూట్‌లు, పనితీరును తనిఖీ చేసేందుకు ప్రత్యేకంగా బృందాన్ని నియమించాలని సూచించింది. అయితే, ఇలాంటి విపత్తులు జరిగిన సమయంలో ప్రతిస్పందన వేగంగా ఉండాలని, జోనల్ రైల్వేల్లో విపత్తు ప్రతి స్పందన వ్యవస్థను సమీక్షించాలని, ఎన్‌డీఆర్‌ఎఫ్ వంటి వివిధ విపత్తు ప్రతిస్పందన దళాల మధ్య సమన్వయాన్ని సమీక్షించాలని రైల్వేలకు సూచించాలని నివేదిక పేర్కొంది. ఇదిలా ఉండగా.. జూన్ 2న బాలాసోర్ బహనగ బజార్ వద్ద జరిగిన ప్రమాదంలో 292 మంది మరణించగా.. వెయ్యి మందికిపైగా గాయపడ్డారు. దేశంలోనే అతిపెద్ద రైలు ప్రమాదంగా నిలువగా.. ఘటనలో మృతి చెందిన వారిని గుర్తిస్తున్నారు. దాదాపు 50 వరకు ఇంకా మృతులను గుర్తించాల్సి ఉంది. డీఎన్‌ఏ నమూనాలను సేకరించి.. మృతుల ఆచూకీ తెలుసుకునేందుకు రైల్వేశాఖ ప్రయత్నిస్తున్నది.

## మోక్షం ఎప్పుడు..?

(మొదటి పేజీ తరువాయి)

ఈ డీపీఆర్‌కు ప్రభుత్వం రూ. 2.5 కోట్లను కేటా యించింది. ప్రకాశం బ్యారేజీకి దిగువన 12 కిలోమీటర్ల దూరంలో పెనమలూరు మండలం చోడవరం వద్ద ఒక బ్యారేజీనీ, దీనికి దిగువన 60 కిలోమీటర్ల దూరంలో మోపిదేవి వద్ద మరో బ్యారేజీనీ నిర్మించడానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ బ్యారేజీల డిజైన్లకు జలవనరుల శాఖ ఆమోదించింది. దీంతో అటు- మోపిదేవి వద్ద, ఇటు- చోడవరం వద్ద పరిస్థితులు పూర్తిగా మారతాయని భావిస్తున్నారు. చోడవరం, మోపిదేవి వద్ద బ్యారేజీల్లో ఒక్కో దాంట్లో 4.5 టీ-ఎంసీ నీరు నిల్వ ఉండేలా నిర్మించాలని నిర్ణయించారు. ప్రకాశం బ్యారేజీ దిగువన నదీ పరీవాహక ప్రాంతంలో చుక్క నీరు ఉండట్లేదు. వరదలు వచ్చినప్పుడు ఈ ప్రాంతం నిండుకుండలా కనిపిస్తుంది. చోడవరం, శ్రీకాకుళం వద్ద నిర్మిస్తే మూడు బ్యారేజీలు అవుతాయి. కొత్తగా మినీ బ్యారేజీలు అందుబాటు-లోకి వస్తే మొత్తం 11.17 టీ-ఎంసీల నీరు నిల్వ ఉంటు-ంది. ప్రభుత్వం రెండు మినీ బ్యారేజీలకు ఒకేసారి ఆమోదం తెలపడంతో నిర్మాణం ఒకేసారి ప్రారంభమవుతుందని భావించారు. అయితే, ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం ముందు ఒక బ్యారేజీకి ఆమోదం తెలిపే యోచనలో ఉన్నట్టు- సమాచారం. మినీ బ్యారేజీల నిర్మాణానికి అవసరమైన నిధులు సంబం ధించి ఫైలు ఆర్థిక శాఖ వద్ద గత ఏడాదిగా పెండింగ్‌లో ఉన్నట్లు- సమాచారం. ఒకేసా రి రెండు మినీ బ్యారేజీల, లేక ఒక బ్యారేజీని నిర్మించే విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టత రావాల్సి ఉంది. అదే సమయంలో నిధులు సమీకరణ విషయంలో కూడా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత లేదని చెబుతున్నారు.

## మహారాష్ట్రలో అరుదైన సంఘటన..

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం ఎమ్మెల్యేల సంఖ్య 200 దాటింది. కాగా, 1972లో తొలిసారి మహారాష్ట్ర ప్రభుత్వంలో 200 మందికిపైగా ఎమ్మెల్యేలు ఉన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా, మొత్తం 222 మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీకి చెందిన వారే. అప్పుడు అసెంబ్లీలో మొత్తం సీట్ల సంఖ్య 270. అయితే ప్రస్తుతం మహారాష్ట్ర అసెంబ్లీలో మొత్తం స్థానాల సంఖ్య 288. ప్రస్తుతం బీజేపీకి 105 మంది సభ్యులున్నారు. సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు 40 మంది ఎమ్మెల్యేలున్నారు. ఈ రెండు పార్టీల ఎమ్మెల్యేల సంఖ్య 145. మరోవైపు షిండే-బీజేపీ ప్రభుత్వంలో ఇతర పార్టీల ఎమ్మెల్యేలు కూడా భాగంగా ఉన్నారు. బహుజన్ వికాస్ అఘాడీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు, ప్రహార్ జనశక్తి పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు, రాష్ట్రీయ సమాజ్ పార్టీకి చెందిన ఒక సభ్యుడు, జన్ సురాజ్య శక్తి ఎమ్మెల్యే, 13 మంది స్వతంత్రులు కలిపి 20 మంది సభ్యుల మద్దతు ఉంది. వీరితో కలిపి మొత్తం 165 మంది ఎమ్మెల్యేలు మహారాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నారు. కాగా, తాజాగా ఎన్సీపీకి చెందిన మొత్తం 53 మంది ఎమ్మెల్యేల్లో అజిత్ పవార్ వర్గానికి చెందిన 36 మంది షిండే-బీజేపీ ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నట్లు తెలుస్తున్నది.

# ఇదేం బాదుడు జగనన్నా!

## యువగళం పాదయాత్ర విజయవంతం చేద్దాం: పోలంరెడ్డి దినేష్ రెడ్డి



బుచ్చి టౌన్ ప్రజాపాలన ప్రతినిధి: :రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లేందుకు నారా లోకేష్ యువగళం పాదయాత్ర మంగళవారం నాడు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గానికి చేరుతుందని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ పోలం రెడ్డి దినేష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.కుప్పంలో ప్రారంభమైన యువగళం పాదయాత్ర 400 రోజులు 4000 కిలోమీటర్లు సాగుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పనులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారికి మేమున్నామని భరోసా ఇవ్వడమే పాదయాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు. అన్ని వర్గాల ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారని చెప్పారు. అధికారంలోకి వచ్చాక వారి సమస్యలను పరిష్కరిస్తారని నారా లోకేష్ హామీ ఇస్తున్నారని తెలిపారు. 4వ తేదీ మంగళవారం పాదయాత్ర కోవూరు నియోజకవర్గానికి చేరుకుంటుందని తెలిపారు. నాలుగో తేదీ అర్ధరాత్రి సాలు చింతల వద్ద బస చేసి 5వ తేదీ ఆయన కోవూరు నుండి పాటూరు,దామరమడుగు మీదుగా బుచ్చిరెడ్డిపాలెం కు చేరుకుంటుందన్నారు. 6వ తేదీ సాయంత్రం బుచ్చి బాంబే రోడ్డులోని వైయస్సార్ విగ్రహం వద్ద భారీ సభ ఏర్పాటు చేయనున్నమని తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో 1900 కిలోమీటర్లు చేరుకోవడంతో మైలురాయి ఏర్పాటు చేస్తామని తెలిపారు.ప్రతి ఒక్కరు ఇందులో భాగ్యస్వాములై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం చెల్లాయి పాలెం వద్ద నారా లోకేష్ బస చేసే ప్రదేశాన్ని మరియు బుచ్చి పట్టణంలోని బస్టాండ్ కూడలిలో లోకేష్ సభ నిర్వహించే ప్రదేశాన్ని ఆయన నాయకులతో కలిసి పరిశీలించారు.

## మూడోవార్డు అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు: కౌన్సిలర్ డా అందే ప్రత్యూష



బుచ్చి టౌన్ :ప్రజాపాలన ప్రతినిధి: బుచ్చి రెడ్డి పాలెం పట్టణంలోని నగర అభివృద్ధిలో భాగంగా మూడో వార్డులో కోవూరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం హామీ మేరకు కౌన్సిలర్ అందే ప్రత్యూష ఇస్కపాళెం గ్రామంలో ఆదివారం నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల యువజన అధ్యక్షులు చిరమణ సురేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మించేందుకు సహకరించిన ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.వార్డు ప్రజలు ఎప్పటికి ఋణపడి ఉంటారన్నారు.త్వరలోనే డ్రైనేజీ కాలువల నిర్మాణం కూడా ఎమ్మెల్యే సహకారంతో కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు నెంబర్ మరియు వైసిపి నాయకులు బిట్రగుంట సురేష్,రంజిత్,, మైనారిటీ రూరల్ నాయకులు ఫయాజ్,ప్రజలు సచివాలయ వలింటర్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ గవర్నర్ దత్తా సుబ్బారావును అభినందించిన రొంగల దేవీప్రసాద్ సారథ్యంలోని ప్రతినిధిబృందం



ప్రజాపాలన ప్రతినిధి: రోటరీ జిల్లా 3020 గవర్నర్ గా విజయవాడ లోని మొగలిరాజపురం ఏ ప్లస్ కన్వెన్షన్ లో రోటరీ జిల్లా 3020 గవర్నర్ గా విజయవాడకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రావూరి వెంకట సుబ్బారావు(దత్తా) 22-23 గవర్నర్ విశ్వనాథం భాస్కర రాం నుండి "స్వీకారం" కార్యక్రమంలో భాద్యతలు స్వీకరించారు. రోటరీ జంగారెడ్డిగూడెం అధ్యక్షునిగా భాద్యతలు చేపట్టిన రొంగల దేవీప్రసాద్, కార్యదర్శి బవిరిశెట్టి హనుమాన్ తిలక్,ఉపాధ్యక్షులు వూడా రాంగోపాల్(గోపీ),జిల్లా కమ్యూనిటీ సర్వీస్ డైరెక్టర్ కే ఎల్ ఎన్ ధనకుమార్,ఫౌండేషన్ రీజినల్ చైర్మన్ గణిత ఆనంద ప్రసాద్ తో కూడిన ప్రతినిధి బృందం విజయవాడ వెళ్లి గవర్నర్ దత్తా సుబ్బారావును దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి రొంగల దేవీప్రసాద్ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. రొంగల దేవీప్రసాద్ మాట్లాడుతూ 23-24 కార్యాచరణ ప్రకటన గవర్నర్ దత్తా నుండి వెలువడిన నేపధ్యంలో సమాజానికి రోటరీ జంగారెడ్డిగూడెం ద్వారా మరింత సేవను సభ్యులు,దాతలు,శ్రేయోభిలాషులు, స్నేహితుల సహకారంతో అందించే రీతిలో కృషిసల్పుతామని అన్నారు. దత్తా ను అభినందించినవారిలో అసిస్టెంట్ గవర్నర్ చోడిపిండి సుబ్రహ్మణ్యం, కొయ్యలగూడెం మరియు నిడదవోలు సెంట్రల్ ప్రతినిధులు కూడా రొంగలతో పాటు ఉన్నారు.

## రిజిస్ట్రేషన్ చార్జీలు యాభై శాతం నుంచి వంద శాతం పెంచడం ధర్మమా?



కడప జిల్లా: ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం అత్యంత దారుణం అని తెలుగుదేశం పార్టీ నాయకులు షబ్బీర్,బాలస్వామి రెడ్డి, జగన్నధరెడ్డిలు అన్నారు.సోమవారం వేంపల్లిలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేదవాళ్ళ సొంత ఇంటి కలకోసం రెండు సెంట్ల స్థలం కొన్న దానిపై రిజిస్ట్రేషన్ చార్జీలు దాదాపు యాభై శాతం నుంచి వంద శాతం వరకు పెంచి పేదల మీద భారం వెయ్యడం జగన్ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని వారు విమర్శించారు. అందుకు ఉదాహరణగా వేంపల్లి మండలం లోని షబ్ రిజిస్టర్ కార్యాలయం నందు ఒక చదరపు అడుగు 1300 వందల రూపాయలు ఉన్న దానిని 1800 రూపాయలు,2000 రూపాయలు ఉన్న దానిని 2500 రూపాయలకు పెంచడం,కొన్ని ఏరియాలలో చదరపు అడుగుకు 3500 రూపాయలు ఉన్న దానిని 4000 రూపాయలు,మరియు 5000 రూపాయల వరకు పెంచడం దారుణం అని అన్నారు.యూజర్ చార్జీలు ఒక్క డాక్యుమెంటుకు 250 రూపాయలు గతంలో ఉంటే ఇప్పుడు దాన్ని 550 రూపాయలకు పెంచడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో ఇలా రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచుతూ పేదల నడ్డి విరుస్తూ అధిక పీజులు వసూలు చేయడం జగన్ ప్రభుత్వం యొక్క హేయమైన చర్య అని వారన్నారు. పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వ పాలన అన్ని రంగాల్లో విఫలం అయ్యిందన్నారు.అధిక బస్సు ఛార్జీలతో పాటు డీజిల్,పెట్రోల్ ధరలపై రాష్ట్ర వాటా సెస్సు ఇతర రాష్ట్రాల కంటే భారీగా వసూలు చేస్తోందన్నారు . విద్యుత్ ఛార్జీలు కూడా భారీగా పెంచిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇసుక ఉచితంగా ఇస్తే జగన్ ప్రభుత్వం ఇసుకను అధిక రేటుతో విక్రయిస్తోందన్నారు.పేదల ఇళ్లకు అవసరమయ్యే ఇసుక,గ్రావెల్,రాళ్ళు వాటి విషయంలో కూడా డబ్బులు వసూలు చేస్తూ పేదల నడ్డి విరుస్తోందని వారు విమర్శించారు. జగన్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన తప్ప మరొకటి చేయలేదని అన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్,జిల్లా తెలుగురైతు అధ్యక్షులు బాలస్వామి రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు జగన్నాథ రెడ్డిలతో పాటు నాయకులు ఎద్దుల. శేషారెడ్డి, మహబూబ్ షరీఫ్,ఎన్.కృష్ణా రెడ్డి,రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణకు రూ. 47 కోట్లు మంజూరు

**వేంపల్లె పట్టణాభివృద్ధికీ సీఎం కృషి**

**ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధే లక్ష్యంగా వైఎస్ఆర్సీపి ప్రభుత్వ పాలన**

**వేంపల్లె మండలాభివృద్ధికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చొరవ**

**జడ్పీటీసీ ఎమ్. రవి కుమార్ రెడ్డి**



వేంపల్లె: ప్రజాపాలన ప్రతినిధి: రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి రూ. 47 కోట్లు నిధులు మంజూరైనట్లు జడ్పీటీసీ సభ్యులు ఎమ్. రవి కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేంపల్లె పట్టణాభివృద్ధిలో భాగంగా స్థానిక నాలుగు రోడ్ల కూడలి నుంచి కడప రోడ్డు హనుమాన్ జంక్షన్ వరకు, అలాగే నాలుగు రోడ్ల కూడలి నుంచి పులివెందుల రోడ్డు ఎన్టీఆర్ సర్కిల్ వరకు రోడ్డు విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 47 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రద్యుమ్న ఉత్తర్వులు జారీ చేశారు. రోడ్ల లైను 72/0 అడుగుల మేర వెడల్పు, ఫుట్ పాత్, సిమెంటు రోడ్డు, లైటింగ్, డివైడర్లకు కలిపి ఈ నిధులు మంజూరయ్యాయి. అంతేకాకుండా రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లు, వాణిజ్య సముదాయాలు కోల్పోయిన బాధితులకు కూడా నష్టపరిహారం అందిచనున్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ వేంపల్లె పట్టణాభివృద్ధికీ సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధే లక్ష్యంగా వైఎస్ఆర్సీపి ప్రభుత్వం పాలన అందిస్తున్నట్లు తెలిపారు. వేంపల్లె మండలాభివృద్ధికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఎంతో చొరవ తీసుకుని, అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు.

## పోలీస్ అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలి

**నిరుద్యోగ యువతతో చెలగటమడుతున్న రాష్ట్ర ప్రభుత్వం**

**పీ డీ ఎస్ యూ- పీవైఎల్**




ప్రజాపాలన ప్రతినిధి: ,ప్రిలిమ్స్ లో అర్హత సాధించిన ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులకు తక్షణమే ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ డీ ఎస్ యూ) జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) నగర కార్యదర్శి రాము డిమాండ్ చేశారు.రాష్ట్ర కార్యవర్గం పిలుపుమేరకు కర్నూలు పట్టణంలో గాయత్రి ఎస్టేట్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా నిర్వహించి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట తప్పను మడమ తిప్పను నిరుద్యోగుల సమస్యల విన్నాను చూశాను అని చెప్పి అధికారం కొచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న నేటికీ ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తానని చెప్పి, పోలీసు అమరవీరుల వార్షికోత్సవంలో ప్రతి సంవత్సరం పోలీసు పోస్ట్ లు భర్తీ చేస్తానని చెప్పి, ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తారని చెప్పి, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి, నేటికీ ఒక పోస్ట్ కూడా భర్తీ చేయలేదని అన్నారు. అదేవిధంగా పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై పోస్టులు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేసి ప్రిలిమ్స్ పరీక్షలు రాసి అర్హత సాధించిన అభ్యర్థులకు ఇప్పటివరకు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించలేదని ఆరోపించారు. తక్షణమే ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 50677 ఉపాధ్యాయ పోస్టులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వివిధ శాఖలో ఉన్న రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల 50 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతినిరుద్యోగి కు నిరుద్యోగ భృతి కింద 5000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రభుత్వమే నిర్వహించాలని అన్నారు. లేనిపక్షంలో నిరుద్యోగులు విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంప్రసాద్, దివాకర్, దిలీప్, కేశవ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గురుపూర్ణిమ మహోత్సవం



టీ నర్సాపురం: ప్రజాపాలన ప్రతినిధి: టీ నర్సాపురం మండలం బొరంపాలెం గ్రామ లో గురుపూర్ణిమ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 5 గంటల నుంచి కాకడ హారతి తో మొదలై సాయి బాబా వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు, భజనలతో భక్తులు విశేషంగా జరుపుకున్నారు. గురుపూర్ణిమ సందర్భంగా పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో సాయి మందిరానికి విచ్చేశారు అనంతరం మందిర కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు మండలంలోని పలు గ్రామాల్లో సాయి మందిరాల్లో గురుపూర్ణిమ ఉత్సవాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్ పర్సన్ చెరుకువాడ నరసింహారావు ( నాని) మాట్లాడుతూ సాయి మందిరాలు ప్రశాంతతకు నిలయాలని, గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంపరాల ఉమామహేశ్వరరావు బచ్చు నందకుమార్ బి జగదీష్ జయవరపు బాలయ్య కే ప్రవీణ్ పల్లా రమేష్ కొనకళ్ళ సురేష్ కొనకల్లు మల్లయ్య సురేష్ జయవరపు మధు కే ప్రసాద్ కే జగదీష్ మరియు గ్రామ పెద్దలు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రజా రవాణా శాఖ జాయింట్ కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన రవికాంత్కి అభినందనలు



గుంటూరు ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా రవాణా శాఖ జాయింట్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గౌరవ రవికాంత్ గారిని ప్రజా రవాణా శాఖ అభ్యుదయ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్క సాయిబాబు 3.7.2023 సోమవారం ఉదయం 11.30 నిమిషాలకు మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలిపారు. ప్రజా రవాణా శాఖ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాన కార్యదర్శి తెలియపరిచారు. ప్రజా రవాణా శాఖ ఉద్యోగుల గ్రీవెన్స్ డే గా వారంలో ఒకరోజు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అంబటి సాంబశివరావు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రచార కార్యదర్శి అభ్యుదయ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ విజయవాడ

## సమాజసేవలకు గురువులు ఆదర్శ్యం




తిరుపతి ప్రజాపాలన ప్రతినిధి: తిరుమల బైపాస్ రోడ్డు నందు గల ప్రకాశం మునిసిపల్ పార్క్ నందు యోగ మాస్టర్ వెంకటేశ్వర్లు గారిని గురుపూజోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ మరియు కార్యదర్శి జగన్నాథం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఉచితంగా యోగ విద్యను మాస్టర్ వెంకటేశ్వర్లు నేర్పిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారికి సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ , కార్యదర్శి జగన్నాథం, రాజేశ్వరి , కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ కనకదుర్గ గుడిలో అమ్మవారిని దర్శనం చేసుకున్న మల్లు భట్టి విక్రమార్క దంపతులు



మధిర ప్రజాపాలన ప్రతినిధి: నియోజకవర్గ శాసనసభ్యులు శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క గారు 1360 కిలోమీటర్లు పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కనకదుర్గ అమ్మవారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు

## 'స్కంద' గా రాబోతున్న రామ్ పోతినేని




యాక్షన్ డైరెక్టర్ బోయపాటి శ్రీను ప్రస్తుతం హీరో రామ్ తో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈరోజు ఈ సినిమా టైటిల్‌ని ప్రకటించారు మేకర్స్. 'స్కంద' అనే పవర్ ఫుల్ టైటిల్ ను ఈ సినిమాకి ఫిక్స్ చేశారు. అలాగే ఈ టైటిల్‌ని రివీల్ చేస్తూ మేకర్స్ ఓ ఇంట్రస్టింగ్ యాక్షన్ గ్లింప్స్ ను విడుదల చేశారు. ఈ యాక్షన్ గ్లింప్స్‌లో రామ్ ఫుల్ యాక్షన్ మోడ్ లో కనిపిస్తున్నాడు. ఇక ఈ చిత్రాన్ని పలు భారతీయ భాషల్లో విడుదల చేయనున్నట్టు చిత్రబృందం ధృవీకరించింది. సెప్టెంబరు 15, 2023న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాలోలో రామ్ పోతినేని సరసన శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే సాయి మంజ్రేకర్ కూడా ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. మొత్తానికి బోయపాటి చేస్తున్న ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. అన్నిటికీ మించి హీరో ఎవరైనా తన సినిమాల్లో మాస్ ఎలిమెంట్స్ ను పక్కాగా ప్లాన్ చేసి హిట్ కొట్టడంలో బోయపాటికి మంచి అనుభవం ఉంది. ఈ మూవీని పాన్ ఇండియన్ రేంజ్ లో శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాస చిట్టూరి గ్రాండ్ గా నిర్మిస్తున్నారు.

## 'యానిమల్' రిలీజ్ పై క్లారిటీ !




సందీప్ వంగా తన కొత్త సినిమా 'యానిమల్' ని బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్ ?తో చేస్తున్న సంగతి తెలిసిందే. వాస్తవానికి ఈ సినిమా ఆగస్టు 11, 2023న విడుదల కావాల్సి ఉంది. ఐతే, ఈ రిలీజ్ డేట్ ను వాయిదా వేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమా రిలీజ్ వాయిదాకి కారణం ఏం జరిగిందో వివరించేందుకు సందీప్ రెడ్డి వంగా స్వయంగా ఓ వీడియో పోస్ట్ చేశారు. ఎక్కువ నాణ్యత కోసమే రిలీజ్ డేట్ ను పోస్ట్ చేశామని తెలిపారు. సినిమాలో మొత్తం ఏడు పాటలు ఉంటాయని, వాటిని ఐదు భాషల్లో పాడేలా చేయడానికి మరింత సమయం పడుతుందని సందీప్ రెడ్డి వివరించారు. డిసెంబర్ 1, 2023న ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేయడానికి మంచి తేదీగా నిర్ణయించినట్లు సందీప్ వంగా చెప్పుకొచ్చాడు. కాగా మనుషుల్లో మారుతున్న స్వభావాల చుట్టూ సాగే కథ ఇది. మనిషి జంతువులా మారితే ? ఈ కోణంలో ఈ 'యానిమల్' సాగనుంది. ఈ సినిమాకు సిద్ధార్థ్ గరిమ మాటలు సమకూర్చగా హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతాన్ని అందించారు. టీ సిరీస్ భూషణ్ కుమార్, భద్రకాళీ పిక్చర్స్, సినీ స్టూడియోస్ వన్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

## కాజల్ బ్యూటీ సీక్రెట్ పప్పు అన్నమా?



చందమామ కాజల్ అగర్వాల్ బ్యూటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు పెళ్లి చేసుకుని ఓ బిడ్డకు తల్లైనా! అదే బ్యూటీతో ఆకట్టుకుంటుంది. నవ నాయికలా అవకాశాలు అందుకోవడంలోనూ దూకుడు చూపిస్తుంది. యూత్ లో క్రేజీ భామగా దూసుకుపోతుంది. మరి ఈ బ్యూటీ వెనుక సీక్రెట్ ఏంటి? అందరా జిమ్ కి వెళ్లడం..24 గంటలు నీళ్లు తాగడం! మితంగా తినడం వంటివి అనుకుంటే తప్పులో కాలేసినట్లే. కాజల్ బ్యూటీ లెక్క ఇక్కడ వేరే ఉంది. ఉదయాన్ని చిన్న పాటి ఎక్సరసైజులు ముగించిన తర్వాత ఉడకబెట్టిన గుడ్డు తింటుందిట. దాంతో పాటు ఒకొ జొన్న రొట్టే కర్రీతో పాటు తీసుకుంటుందిట. ఇక మధ్యాహ్నం లంచ్ లో...రాత్రి డిన్నర్ లో కచ్చితంగా పప్పు ఉండాల్సిందేనట. రెండు పూటలు రైస్ తప్పకుండా పప్పుతోనే తింటుందిట. ఇంట్లో ఉన్నా..సినిమా సెట్స్ లో ఉన్నా? ఆ రెండు పూటలు పప్పు ఉండాలని ముందే చెబుతుందిట. పప్పు చాలా ఇష్టంగా తింటుందిట. సాయత్రం పూట శాండ్ విచ్ తింటుందిట. కానీ నాన్ వెజ్ మాత్రం ముట్టుకోదటు. దాని వాసన కూడా పడదంట. పూర్తిగా శాఖాహారిని అంటోంది. అప్పుడప్పుడు అన్నంలోకి రాజ్మా చావల్ తీసుకుంటుందిట. పన్నీరు కూడా ఎంతో ఇష్టంగా తింటుందిట. దీని వల్ల ప్యాట్ ఫామ్ అవుతుందని తెలిసినా తింటుందిట. అలాగే ప్రతీ రోజు ప్రోటీన్ షేక్స్..కొబ్బరి నీళ్లు తాగుతుంటా. చీట్ మీల్ డే రోజు మాత్రం అమ్మ చేసే పరోటాలు కనీసం పదైనా లాంగించాల్సిందే అంటోంది. అలాగే అమ్మడు మంచి మ్యూజిక్ ప్రియురాలు అట. ఇళయరాజా పాటలు ఎక్కువగా వింటుందిట. మణిరత్నం సినిమాలు అప్పుడప్పుడు చూస్తుందిట. పుస్తకాలు కూడా బాగానే చదువుతుందిట. రీడింగ్ హ్యాబిట్ చిన్నప్పటి నుంచి ఉందిట. ఆయన్ రాండ్ రాసిన ఫౌంటెన్ హెడ్ పుస్తకం ఎంతో ఇష్టంగా చదువుతుందిట. ఇక అమ్మడు నటిగా ఎంత బిజీగా ఉందో చెప్పాల్సిన పనిలేదు. తెలుగులో మూడు సినిమాలు చేస్తోంది. అలాగే ఇండియన్ -2లోనూ నటిస్తోన్న సంగతి తెలిసిందే.

## గురూజీ ఇస్మార్ట్ మూవీ ఉన్నట్లా? లేనట్లా?



టాలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ త్రివిక్రమ్ దర్శకత్వంలో ప్రస్తుతం గుంటూరు కారం సినిమా రూపొందుతోంది. ఆ సినిమా చిత్రీకరణ పూర్తి అవ్వకుండానే ఇటీవలే అల్లు అర్జున్ తో ఒక సినిమాను ప్రకటించిన విషయం తెల్సిందే. అల్లు అర్జున్ తో నాల్గవ సినిమాకు రెడీ అయిన త్రివిక్రమ్ చాలా ఏళ్ల క్రితం కమిట్ అయిన సినిమాను మాత్రం ఇప్పటి వరకు మొదలు పెట్టడం లేదు అంటూ కొందరు విమర్శిస్తున్నారు. త్రివిక్రమ్ కెరీర్ ఆరంభంలో స్రవంతి రవికిషోర్ బ్యానర్ లో మంచి ఆఫర్లు వచ్చాయి. ఆ ఆఫర్ల వల్లే త్రివిక్రమ్ తన ప్రతిభను చూపించుకున్న విషయం తెల్సిందే. అందుకే ఆ బ్యానర్ రుణం తీర్చుకోవాలి అనే ఉద్దేశ్యంతో ఆ ఫ్యామిలీకి చెందిన హీరో రామ్ తో ఒక సినిమాను చేసేందుకు త్రివిక్రమ్ ఆ మధ్య ప్లాన్ చేస్తున్నట్లుగా వార్తలు వచ్చాయి. రామ్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో సినిమా అదుగో ఇదుగో అంటూ వాయిదా పడుతూ వస్తోంది. గుంటూరు కారం సినిమాకు ముందు చర్చ జరిగింది.. గుంటూరు కారం సినిమా తర్వాత రామ్ తో త్రివిక్రమ్ సినిమా ఉంటుందనే వార్తలు వచ్చాయి. ఇప్పుడు రామ్ తో కాకుండా అల్లు అర్జున్ తో సినిమా మొదలు పెట్టడంతో అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో రామ్ సినిమా ఉంటుందా లేదా అనే అనుమానాలను కొందరు వ్యక్తం చేస్తున్నారు.

తరామ్ ప్రస్తుతం బోయపాటి శ్రీను దర్శకత్వంలో ఒక సినిమాను చేస్తున్నాడు. ఆ వెంటనే పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఒక సినిమా ను చేయబోతున్నాడు. ఆ రెండు సినిమాల తర్వాత అయినా త్రివిక్రమ్ దర్శకత్వంలో రామ్ నటించే అవకాశాలు ఉన్నాయా అనేది చూడాలి. త్రివిక్రమ్ రూపొందిస్తున్న సినిమాల ఖరీదు వందల కోట్లు... బడా చిత్రాలను రూపొందిస్తున్న త్రివిక్రమ్ రామ్ వంటి చిన్న స్టార్ తో సినిమా కు ఆసక్తి చూపించడం లేదా అంటూ కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## భోళా శంకర్ షూటింగ్ ముగించాడు



మెగాస్టార్ చిరంజీవి భోళా శంకర్ గా అభిమానులను అలరించేందుకు సిద్ధమయ్యారు. తమన్నా కథానాయికగా మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ మెగా చిత్రం 2023 ఆగస్టు 11న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఐతే, ఈ రోజు, చిత్ర దర్శకుడు మెహర్ రమేష్ సోషల్ మీడియా వేదికగా భోళా శంకర్ షూటింగ్ మొత్తం పూర్తయిందని ప్రకటించారు. సినిమా కోసం కష్టపడిన నటీనటులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపేందుకు ఆయన ఈ పోస్ట్ చేశారు. ప్రస్తుతం భోళా శంకర్ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోందని, త్వరలోనే మ్యూజికల్ అప్ డేట్ లను విడుదల చేస్తామని మెహర్ రమేష్ తన పోస్ట్ లో పేర్కొన్నాడు. ఇక ఈ చిత్రంలో కీర్తి సురేష్, సుశాంత్, రఘుబాబు, మురళీ శర్మ, రవిశంకర్, వెన్నెల కిషోర్, తులసి, సురేఖావాణి తదితరులు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. మహతి స్వర సాగర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తోంది. మరీ మెగాస్టార్ ను మెహర్ రమేష్ ఎంత కొత్తగా చూపిస్తాడో చూడాలి.

## రామ్ చరణ్ తో దీపికా సీక్రెట్ ఇదే..!




ఆర్ఆర్ఆర్ తో రామ్ చరణ్ గ్లోబల్ స్టార్ గా మారిపోయారు. దీని తర్వాత ఆయన అన్నీ పాన్ ఇండియా మూవీలను మాత్రమే ఎంచుకుంటున్నారు. మొన్నటి వరకు గేమ్ ఛేంజర్ కోసం ఆయన కష్టపడ్డారు. ఇటీవల కూతురు పుట్టడంతో షూటింగ్స్ కి బ్రేక్ ఇచ్చి భార్య తన ముద్దుల యువరాణితో సరదాగా గడుపుతున్నారు. క్రమంలో తాజాగా ఆయనకు సంబంధించిన ఓ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ఆ ఫోటోలో ఆయనతో పాటు బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె కూడా ఉండటం విశేషం. వీరి సీక్రెట్ మీటింగ్ వెనక ఉన్న అసలు విషయం కూడా బయటకు వచ్చింది. ఇంతకీ మ్యాటరేంటంటే దీపికా ఆమె భర్త రణవీర్ తో కలిసి చరణ్ ఓ ప్రాజెక్టు కోసం పనిచేశాడట. ఇందుకు సంబంధిదంచి 'షో మీ ద సీక్రెట్' పేరుతో కూడిన వీడియో ప్రస్తుతం ఆన్లైన్లో వైరల్గా మారింది. ఈ వీడియోలో కంటెంట్ చాలా కొత్తగా ఆకట్టుకునేలా ఉంది. అయితే అది మూవీ మాత్రం కాదని తెలుస్తోంది. కానీ వీడియో మాత్రం విపరీతంగా ఆకట్టుకుంటోంది. వీడియోలో ఉన్న కంటెంట్ విషయానికి వస్తే దీపికా పదుకొణే తన భర్త కోసం వెతుకుతూ ఉంటుంది. ఈ క్రమంలోనే పోలీసు అధికారి రణవీర్ కి ఫిర్యాదు చేస్తుంది. ఇక రామ్ చరణ్ సీక్రెట్ ఏజెంట్ గా కనిపిస్తుండగా త్రిష కూడా కీలక పాత్రలో పోషిస్తున్నట్లు తెలుస్తోంది. అసలు దీపికా భర్త ఎవరు..? అతను ఎక్కడికి వెళ్లాడు? రామ్ చరణ్ త్రిషకి సంబంధం ఏంటి? ఈ విషయాలన్నీ తెలియాలంటే జులై 5వ తేదీ వరకు ఆగాల్సిందే. ఆ రోజున ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలియనున్నాయి. ఈ వీడియో ఒక బ్రాండ్ కోసం చేసిన యాడ్ అని తెలుస్తోంది. అయితే ఇది యాడ్ అయినప్పటికీ నెటిజన్లను మాత్రం విపరీతంగా ఆకట్టుకుంటోంది. రామ్ చరణ్ తో దీపిక ను కలిసి చూడటం ఆయన ఫ్యాన్స్ ని బాగా ఆకట్టుకుంటోంది. వీరిద్దరూ కలిసి సినిమా చేస్తే బాగుండు అని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.